

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

## నామినేషన్లు వేసిన టీడీపి రాజ్యసభ అభ్యర్థులు



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 153 | మంగళవారం 09 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

# భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ



- ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే
- క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ
- ట్యాంపర్ చేయకుండా పకడ్బందీగా భూ రికార్డులు
- గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారు
- గొడ్డలి పట్టే వారికి నాగలి పట్టే వారి బాధలు ఎలా తెలుస్తాయి
- ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- సిద్ధాంతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ
- సాగు,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్న చంద్రబాబు





**ఆచంటబ్యూరో చీఫ్ , జూన్ 8: నంది పత్రిక**

ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని అన్నారు. సోమవారం సిద్దాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగు నీరు, సాగునీరుకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే బాధ్యతను మంత్రి రామానాయుడికి అప్పగించామన్నారు. ఎప్పుడు చూసినా గోదావరి జిల్లా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పంటలు పండించడంలో జిల్లాలో రైతులకు మించిన వారు లేరని కొనియాడారు. రాయలసీమ, విశాఖ జిల్లాల్లో పరిశ్రమల కోసం భూములు కావాలంటే ఇస్తారని.. ఇక్కడ మాత్రం సెంటు భూమి కూడా ఇవ్వరని అన్నారు. అక్వా రైతుల సంక్షేమం కోసం ఓ ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశాంతంగా ఉండే ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారని.. గొడవలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజల భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని మండిపడ్డారు. గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టుకున్న రైతు గుర్తుకు రాలేదని వ్యాఖ్యానించారు. 'మీ భూమి మీద సైకో ఫొటో వేశారు. భూమి మీది.. ఫొటో సైకోది.. నిద్ర లేస్తూనే ఆయన మొహం చూడాల్సి వచ్చేది.

జగన్ పిచ్చితనానికి ట్రీట్‌మెంట్ ఎక్కడ ఉందో తెలీదు. మీకేమైనా తెలిస్తే, ఆ అడ్రస్ ఆయనకు పంపుతాను' అంటూ సీఎం చంద్రబాబు సెటైరికల్ కామెంట్స్ చేశారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేశామని చెప్పారు. 6,688 గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూ రికార్డులు అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 26 లక్షల పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. నిషేధిత జాబితా 22ఎలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో రూ.8వేల కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని చంద్రబాబు వెల్లడించారు.





## 10న ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సిఎం, డిప్యూటి సిఎంల భేటీ



### నేడు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో వీరు పాల్గొన నున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం




- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు.



## ధవళేశ్వరం బ్యారేజీకి మహర్దశ..

**రూ.124 కోట్లతో ఆధునికీకరణ పనులు!**

- 46 ఏళ్ల తర్వాత ధవళేశ్వరం బ్యారేజీకి పూర్తి స్థాయిలో అప్‌గ్రేడేషన్
- తుప్పు పట్టిన 117 గేట్ల స్థానంలో కొత్త గేట్ల ఏర్పాటు
- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం

# భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ

ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు.రాష్ట్రంలో భూ రికార్డుల సంస్కరణలు, రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరి జిల్లాలు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నిలిచాయని కొనియాడిన సీఎం.. ఈ ప్రాంత రైతులు భూమిని సమర్థంగా వినియోగించుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని, భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం సీఎం చెప్పుకొచ్చారు. భూమి రికార్డులను మరింత భద్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌లు, అధునాతన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాము. కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ప్రమాణాల తరహాలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందిస్తున్నాము. రీ-సర్వే, ఈ-కేవైసీ ప్రక్రియల అనంతరం మాత్రమే పాస్ పుస్తకాలు ముద్రిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసాము. ఇంకా 62.32 లక్షల పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది, నిర్ణీత గడువులోగా 90 లక్షల మంది భూ యజమానులకు పాస్ పుస్తకాలు అందజేయడమే లక్ష్యం. గత పాలనలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు మూడు సంవత్సరాల పాటు కృషి చేయాల్సి వచ్చింది. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నాము. రీ-సర్వే 2.0 కింద ఇప్పటికే 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేసాం. అమ్మకం, బహుమతి, విభజన వంటి 9 లక్షల భూ లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నాము. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేస్తూ రూ.10 లక్షల లోపు ఆస్తులకు కేవలం రూ.100తో బదిలీ సౌకర్యం కల్పించాము. అంతకంటే ఎక్కువ విలువ గల ఆస్తులకు రూ.1,000 స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది' అని సీఎం చెప్పారు. అలాగే పాత భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని.. 1బీ, అడంగల్, డీకేటీ, ఇనాం, సీలింగ్ రికార్డులను డిజిటల్ రూపంలోకి తీసుకువస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని, 15 జిల్లాల్లోని 33,012 ఎకరాల షరతు గల పట్టా భూములపై ఆంక్షలను కూడా ఎత్తివేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు జమ చేశామని, కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు రావడానికి నెలల తరబడి పట్టేదని, ప్రస్తుతం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. గోదావరి డెల్టా ప్రాంతంలో కాలువలు, చెరువుల మరమ్మతులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఆక్వా చెరువులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, దాణా ధరలు పెరగడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు. ఆక్వా రంగం రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలకు కీలకమని పేర్కొన్న సీఎం, ఆ రంగానికి అన్ని విధాలా మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆక్వా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను వినియోగించి న్యూట్రాస్యూటికల్ ఔషధాల తయారీకి అవకాశాలు ఉన్నాయని కూడా సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. త్వరలో ఆక్వా రైతుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

**ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు**

**9మంది కార్మికుల దుర్మరణం**

**ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**మంటలు చెలరేగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు**

**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..అధికారులతో ఆరా**

**హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిప్రమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్రమాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి హోంమంత్రి బయలుదేరారు.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**కాశీకి వెళ్తున్న నెల్లూరు బస్సు బోల్తా**

**ముగ్గురు యాత్రికుల దుర్మరణం**

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం చంద్రబాబు మంత్రుల దిగ్భ్రాంతి**

**బీహార్ అధికారులతో మాట్లాడాలని చంద్రబాబు ఆదేశం**

నెల్లూరు జిల్లా నుంచి కాశీ క్షేత్రానికి వెళ్తున్న భక్తుల బస్సు బిహార్‌లో ఘోర ప్రమాదానికి గురైంది. ఔరంగాబాద్ వద్ద యాత్రికుల బస్సును ఒక లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జిల్లాలోని సంగం, ఆత్మకూరు, దుత్తలూరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లిన తమ వారు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో బాధితుల స్వగ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో సంగం గ్రామానికి చెందిన చౌడం హజరత్తయ్య (60) ఉన్నారు. అలాగే నెల్లూరు మిలటరీ కాలనీ, దర్గా మిట్ట ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్, ఈ యాత్రకు ఆర్గనైజర్‌గా వ్యవహరించిన పసుపులేటి వెంకటేశ్వర్లు (63) ఉన్నారు. వీరితో పాటు ఆత్మకూరు వీవర్స్ కాలనీకి చెందిన తూమా పద్మావతి (43) అనే మహిళ కూడా మృతి చెందారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతోన్న వైద్యంపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా నుంచి 46 మంది యాత్రికులతో కాశీ వెళ్లిన ఈ బస్సు ఔరంగాబాద్ వద్ద మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టిందని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, 15 మందికి గాయాలయ్యాయని వివరించారు. బిహార్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి బాధితులకు సాయం అందేలా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ప్రమాదం నుంచి బయటపడిన యాత్రికులను స్వస్థలాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎం ఆదేశాల మేరకు బిహార్ ఉన్నతాధికారులతో పాటు అక్కడి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో ఏపీ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను గయాలోని అనుగ్రహ నారాయణ మగధ్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులంతా క్షేమంగానే ఉన్నారని అధికారులు తెలిపారు. యాత్రికులను స్వస్థలాలకు చేర్చే అంశంపై బిహార్ ప్రభుత్వంతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.జిల్లా యాత్రికుల మృతిపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రమాద వార్తపై తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ.. బిహార్ అధికారులతో అత్యవసర సంప్రదింపులు జరిపారు. రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా వాసుల మృతిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷-రతి చెందారు. జిల్లా యాత్రికుల మృతిపై విచారం వ్యక్తం చేశారు. బిహార్ రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## పెంచిన పెట్రో ధరలకు నిరసన

**10న జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ధర్నా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి సమావేశం కామ్రేడ్ డి.లింగా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా బంటు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 10వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు ఇప్పటికీ ఆరుసార్లు పెంచడంతో సామాన్య ప్రజలకు గుదిబండగా మారిందన్నారు. రైతు కొనే అడుగు పిండి బస్తాకు రూ.300 నుండి 400 పెంచడం వల్ల, యూరియా ఆన్‌లైన్ యాప్ ద్వారా బుకింగ్ చేయాలంటే 60 శాతం రైతులకు ఆ యాప్ గురించి అవగాహన

లేకపోవడంతో రైతులు యూరియా గురించి అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆ యాప్ ని రద్దుచేసి రైతులకు అధికారుల ద్వారా నేరుగా యూరియా అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్,

సహాయ కార్యదర్శి డి.శాంత, మండల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# ధవళేశ్వరం బ్యారేజీకి మహర్దశ..

గోదావరి డెల్టా జిల్లాల జీవనాడి, చారిత్రాత్మక ధవళేశ్వరం బ్యారేజీ (సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ) ఆధునికీకరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బ్రిటీష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఈ ఐకానిక్ నిర్మాణానికి దాదాపు 46 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు పూర్తి స్థాయిలో అప్‌గ్రేడ్ లభించబోతోంది. బ్యారేజీ భద్రతను పెంచడం, నీటి నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గోదావరి డెల్టా పరిధిలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ధవళేశ్వరం బ్యారేజీకి చివరిసారిగా 1980లో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు. అయితే దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ బ్యారేజీలోని పలు భాగాలు బలహీనపడ్డాయి. ముఖ్యంగా ఇందులోని 117 గేట్లు తీవ్రంగా తుప్పు పట్టిపోవడంతో, వాటి భద్రతపై నిపుణుల కమిటీలు తమ నివేదికల్లో పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. దీంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తలకెత్తుకుంది.

**రూ.124 కోట్లతో టెండర్ ఖరారు:** ఈ ఆధునికీకరణ పనుల కోసం ప్రభుత్వం మొదట సుమారు రూ.150 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించింది.చివరకు 'బేకమ్' (దీవమ్మెఎ) కంపెనీ రూ.124.34 కోట్లకు ఈ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా పాతబడిపోయిన, తుప్పు పట్టిన 117 గేట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కొత్త గేట్లను అమర్చనున్నారు. ఈ ఆధునికీకరణ పనులన్నింటినీ రాబోయే రెండేళ్ల కాలపరిమితిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పనులు పూర్తయితే బ్యారేజీ నీటి నిల్వ, విడుదల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల వ్యవసాయ రంగానికి, దీర్ఘకాలిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్ట్ ఒక పెద్ద బూస్ట్‌లా నిలవనుంది. అవసరమైన అధికారిక ఫార్మాలిటీస్ ముగిసిన వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నాయి.

# రన్‌వేపై పేలిన విమానం..

డొమినికన్ రిపబ్లిక్‌లో ఆదివారం ఘోర విమాన ప్రమాదం జరిగింది. అమెరికా రిజిస్ట్రేషన్‌తో ఉన్న గల్ఫ్‌స్ట్రీమ్ +200 (+బశ్రీటర్‌తీమ్ఖుఎ +200) ప్రైవేట్ జెట్ విమానం.. లా రొమానా అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అవ్వడానికి ప్రయత్నిస్తూ క్రాష్ అయింది. రన్‌వేపై వేగంగా దూసుకెళ్లిన విమానం ఒక్కసారిగా పెద్ద అగ్నిగోళంలా మారిపోయింది. ఈ ప్రమాదంలో విమానాన్ని నడుపుతున్న పైలట్, కో-పైలట్ ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రైవేట్ జెట్ డొమినికన్ రిపబ్లిక్‌లోని లా రొమానా నుంచి అమెరికాలోని టెక్సాస్ నగరానికి బయలుదేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, ఎయిర్‌పోర్ట్‌కు నైరుతి దిశలో 16 నాటికల్ మైళ్ల దూరంలో ఉండగా విమానంలో తీవ్ర సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అప్రమత్తమైన పైలట్లు అత్యవసర ల్యాండింగ్ కోసం తిరిగి లా రొమానా ఎయిర్‌పోర్ట్‌కు రావడానికి అనుమతి కోరారు. రన్‌వే 29పై ల్యాండ్ అయ్యే క్రమంలో విమానం అదుపుతప్పి పక్కనే ఉన్న గడ్డి మైదానంలోకి దూసుకెళ్లి భారీ శబ్దంతో పేలిపోయింది

**విచారణ ప్రారంభించిన అధికారులు** ప్రమాదం జరిగిన వెంటనే ఎయిర్‌పోర్ట్ అత్యవసర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లు మరణించినట్లు డొమినికన్ సివిల్ ఏవియేషన్ ఇనిస్టిట్యూట్ (×ణూజ) నిర్ధారించింది. ఈ ఫ్లైట్‌లో ఎలాంటి ప్రయాణికులు లేరని, ఇది కేవలం పొజిషనింగ్ (ఖీవతీతీఎ ఖీశ్రీఱస్త్రష్ట్ర) ఫ్లైట్ మాత్రమేనని అధికారులు తెలిపారు. విమానం వేగంగా దూసుకుపోతూ పేలిపోతున్న దృశ్యాలు అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యాయి. ప్రమాదానికి గురైన గల్ఫ్‌స్ట్రీమ్ +200 విమానాన్ని 2004లో తయారు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణం చాలా స్పష్టంగా ఉందని, ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేవని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. విమానంలోని ఇంజన్ లేదా హైడ్రాలిక్ వ్యవస్థలో తలెత్తిన లోపాల వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్ డేటాను, మెయింటెనెన్స్ రికార్డులను పరిశీలిస్తున్నామని, త్వరలోనే ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలుస్తాయని ఏవియేషన్ అధికారులు వెల్లడించారు.

## నామినేషన్లు వేసిన టిడిపి రాజ్యసభ అభ్యర్థులు

**సానా సతీశ్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ నామినేషన్లు**

టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా సానా సతీశ్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఉదయం ఏపీ అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10:50 గంటల నుంచి 11:50 గంటల వరకు నామినేషన్ కార్యక్రమం జరిగింది. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణికి ముగ్గురు టీడీపీ అభ్యర్థులు.. రెండు సెట్‌ల చెప్పున నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని హాజరయ్యారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భారీగా తరలివచ్చారు. జనసేన ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కూటమి ఐక్యతకు ప్రతీకగా రాజ్యసభ నామినేషన్ కార్యక్రమం జరిగింది. వంగవీటి రాధాకృష్ణ సహా పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు. టీడీపీ రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం అసెంబ్లీలో సందడిగా సాగింది. అంతకుముందు ఉదయం వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు సాన సతీశ్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ ప్రత్యేక పూజలు చేశారు. వీరికి వెంకటపాలెం టీటీడీ దేవస్థానం పండితులు సాదర స్వాగతం పలికారు. టీడీపీ అభ్యర్థులు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని వేద పండితులు ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఏపీ అసెంబ్లీ వరకు టీడీపీ అభ్యర్థులు సైకిళ్లపై వెళ్లి.. ఆపై నామినేషన్ దాఖలు చేశారు.

# రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండిపడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు.

# శ్రీశైలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం





## భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది
## యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం
## ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి
## జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

**శ్రీశైలం/ జూన్ 8(నంది పత్రిక)** భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు. ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు. యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ-విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డీఓ వెంకటశివ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన డా. దీవి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించి యోగా విశిష్టత, యోగ సాధన ద్వారా కలిగే ఆధ్యాత్మిక అనుభూతులను విశదీకరించారు. అనంతరం యోగా గురువులు, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు విశిష్ట అతిథులను శ్రీస్వామి-అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.





# వసతి గృహాలలో ఆల్ఫా సైఫా మైత్రిన్ అనే దోమల మందు పిచికారి



**బేతంచెర్ల జూన్ 8 ( నంది పత్రిక )** వసతి గృహాల్లో చదువుకునే బాల బాలికలకు మలేరియా డెంగ్యూ, చికెన్ గన్యా,బోదకాలు వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వసతి గృహాల యందు, సోమవారం దోమల మందు పిచికారి చేయించడం జరిగినది. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు,కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,దోమల మందు పిచికారి కార్యక్రమం నిశితంగా పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పట్టణ ఆరోగ్య కేంద్రం-1టవ ల్యాబ్ ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి, తగు సూచనలు మరియు సలహాలు అందజేసశారు.ఈ కార్యక్రమం నందు జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అస్లీమా, మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు,హెల్త్ అసిస్టెంట్లు రామాంజనేయులు విజయ్ కుమార్,సుభాష్ బాబు ప్రభాకర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సంత జూటూరులో వేలం పాటలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 8:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలో సోమవారం దేవాలయ భూములకు సంబంధించి బహిరంగంగా వేలం పాటలను నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ, ఆంజనేయస్వామి దేవస్థానం లకు సంబంధించి 46.96 ఎకరాల భూమికి వేలంపాటలను నిర్వహించారు. గత సంవత్సరం 7,70,000 రూపాయలకు వేలం పాటలు నిర్వహించగా ఈ సంవత్సరం 780 వేల రూపాయలకు వేలంపాట జరిగింది. పదివేల రూపాయల ఆదాయం మాత్రమే లభించింది. ఈ వేలం పాటలలో పర్యవేక్షణ అధికారిగా నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి టి హరిప్రసాద్ నాగప్రసాద్ తో పాటు చైర్మన్ నాగ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు గౌతం సుబ్రహ్మణ్య కుమార్ శర్మ, పోలీసు సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# వెలుగోడులో ఎస్డిపిఐ కార్యకర్తల సమావేశం.

## బలంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టాలి : జహీర్ అబ్బాస్.

**వెలుగోడు, జూన్ 8 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. స్థానిక ఎస్డిపిఐ మండల సమావేశానికి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ జహీర్ అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సామాజిక



న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కుల కోసం ఎస్డిపిఐ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని చెప్పారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు మణిహారం హనీఫ్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాల కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను పటిష్టం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. యువతకు సామాజిక, రాజకీయ అవగాహన కల్పిస్తూ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు లింక రాజు మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ప్రజా సమస్యలపై స్పందించేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కలాం, శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గౌస్, కార్యదర్శి తౌసిఫ్, కోశాధికారి మోయిన్, ఉపాధ్యక్షులు హఫీజ్ షఫీ, కమిటీ సభ్యులు మునీర్, ఇమ్రాన్, ఇంతియాజ్, ఫయాజ్‌లతో పాటు నందికోటూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి ఆరిఫ్, కమిటీ సభ్యులు మహబూబ్, హన్మంతు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడే ఎరువుల నిల్వలు..

## వ్యవసాయ అధికారి సుమతి.

**రుద్రవరం ప్రతినిధి జూన్ 08 (నంది పత్రిక):** మండలంలోని ఆయా గ్రామాల రైతులకు సరిపడే ఎరువుల నిల్వ లు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం ఆమె మండలంలోని ఆలమూరు గ్రామంలోని ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటువంటి ఎరువులు పంపిణీని తనిఖీ చేయడమైనది. ఏపీఏఐఎంఎస్ యాప్ సర్వర్ సమస్యల వలన ఈ రోజు ఎరువుల పంపిణీ సజావుగా జరగలేదని కాబట్టి రైతులు అందరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని రేపు లేదా ఎల్లుండి లోపల సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు .మండలంలోని ఎరువులు దుకాణాలలో సరిపడేంత నిల్వలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన ఆందోళన చెందకుండా రైతు ఏ పంట వేస్తారో ఆ పంటకు మాత్రమే ఎరువులు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక రైతు ఏపీఏఐఎంఎస్ యాప్ ను అలాగే రైతు విశిష్ట సంఖ్యను కలిగిఉండాలని రైతులకు సూచించారు. ఎరువుల పంపిణీలో ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే మండల వ్యవసాయ అధికారిని లేదా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని రైతులకు తెలిపారు.



# పెరిగిన ధరలకు నంద్యాలలో జరుగు రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

**రుద్రవరం ప్రతినిధి జూన్ 08 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెరిగిన విరువులు, పెట్రోల్, డీజల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నేడు ఉదయం 11 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగు నిరసన రాస్తారోకో కార్యక్రమంలోని రైతులు,, ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, జిల్లా నాయకుల సుధాకర్, రుద్రవరం మండల అధ్యక్షుడు గురెడ్డి, మద్దిలేటి, అబ్దుల్లా తదితరుల ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ, పాటల ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సంత మార్కెట్ వద్ద మరియు అమ్మవారి శాల వద్ద జరిగిన సభలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు లొంగిపోయి మన దేశ కార్పొరేట్ కంపెనీలైన అదాని, అంబానీ లకు ఏజెంట్లుగా మారి మన దేశ ప్రజలందరిపై భారాలు వేస్తుంది అన్నారు. ప్రధానంగా రైతాంగం వాడే 20 20 0 13, 10 26 26, 14 35 14, 28 28 0, పొటాష్, సల్ఫేట్ లాంటి ఎరువుల పైన బస్తాకు 150 నుండి 600 రూపాయలు పెంచిందని, పెట్రోల్ ,డీజిల్ పైన లీటరుకు 8 రూపాయలు పెంచినది అన్నారు. అలాగే వంట గ్యాస్ పైన నిన్నటి దినం 29 రూపాయలు పెంచింది. వీటి తగ్గింపు కోసం నేడు నంద్యాల జిల్లా కేంద్రంలో రైతు సంఘాలు మరియు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగు రాస్తారోకోలు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# కూడళ్ళు, డివైడర్లను పరిశుభ్రంగా ఉంచండి.

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.**





**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 8నంది పత్రిక** నగరంలోని ప్రధాన కూడళ్ళు, డివైడర్ల వద్ద చెత్తచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడళ్ళు, డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలు, చెత్తచెదారం ఎక్కువగా ఉండన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే ఎండిపోయిన మొక్కలను తొలగించి, ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రోడ్లపైన ఉన్న చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రకాశం పార్కు వెనుక వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

# కర్నూలు విఆర్ఓ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**రెవిన్యూ చిరు ఉద్యోగులపై కరుణ చూపాలని వేడుకోలు**

**గ్రామ సర్వేయర్లు మరియు రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి.**

**ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి-నర్సరాజు.రాగిని**



**నందికొట్కూరు జూన్ 8( నంది పత్రిక )** కర్నూలు జిల్లాలో పని ఒత్తిడి వల్ల ఆత్మహత్య చేసుకున్న గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ మృతికి కారణమైన వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సరాజు.రాగిని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జే ఎ సి పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి నర్సరాజు అధ్యర్యంలో నందికొట్కూరు మండల తహసీల్దారు కార్యాలయంలో కర్నూలు వి ఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి న్యాయం జరగాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నరసరాజు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో పనిచేసే రెవిన్యూ ఉద్యోగి అయిన మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని, వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించాలని మహమ్మద్ హుస్సేన్ చావుకు కారణమైన అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అలాగే జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు మరియు గ్రామ రెవెన్యూ సహాయకుల పై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలని సింగిల్ లైన్ మానిటరింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ గ్రామ సర్వేయర్లకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా నాయకులు మహేష్ మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సహాయకులను తక్షణమే ప్రభుత్వం ఆదుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి సరియైన పే స్కేలు అమలు చేయాలని వారికున్న ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు బుద్ధకవి, నందికొట్కూరు తాలుకా ఏపిజిఈఎ నాయకులు జగదీష్,శ్రీనివాసులు మరియు విఆర్ఓ లు ఆనంద్,సురేష్,వెంకటేష్,మనోహర్ గౌడ్, హనుమంతు,మనోహర్, స్వాములు, సుజిత,నవ్య,అంజాద్, రామక్రిష్ణ మరియు సర్వేయర్లతో పాటు గ్రామ రెవెన్యూ సహాయకులు హనుమంతు, పెద్ద మహేష్ తదితరులు పాల్గొన్నారు

# యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానమునకు విరాళం

**బనగానపల్లె జూన్ 8నందిపత్రిక** బనగానపల్లె మండలం, యాగంటిపల్లి గ్రామ వాస్తవ్యులు యామా మధుసూధన రెడ్డి మరియు యామా లోకనాధ రెడ్డి దంపతులు సోమవారం ఆలయమునకు రూ.11,116/- లు విరాళంఅందజేసినట్లు ఆలయ చైర్మన్ బండి మౌళేశ్వర రెడ్డి మరియు ఆలయ ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.



# దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ కల్పించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు**




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆదివారం బుధవార పేటలోని కేశవ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినారు ఈ సమావేశమునకు సామాజిక సమర శత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మన్మధ రావు ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురికి ముక్కు సుబ్బయ్యా మరియు జిల్లా అధ్యక్షుడు జీవి ప్రమోద్ చక్రవర్తి మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుధం అన్నారు దానిని ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్‌సిహెచ్ బజారన్న మాట్లాడుతూ వారు చెప్పిన దాన్ని తీవ్రంగా ఖండించారు భారతదేశంలో ఏ దేవుడినైనా ప్రార్థించుకొనుటకు రాజ్యాంగం హక్కు కల్పించింది అటువంటి హక్కును దళితుల రిజర్వేషన్ ను రద్దు చేయడం సిగ్గుచేటు భారతదేశంలో ప్రధానమంత్రి గాని హోం మంత్రి గాని ప్రజలలోకి వెళ్ళినపుడు ప్రజలతో పాటు మసీదు లలోకి చర్చి లోకి దేవాలయాల లోకి వెళ్తారు మరి వారికి కులం మతం లేనపుడు ఒక దళితుల ప్రజలకే ఎందుకు ఈ వివక్షత చూపుతున్నారు కాబట్టి దళిత క్రైస్తవులకు రాజ్యాంగం లో పొందపరచిన విధం గా 1950 సంవత్సరంలో ఇచ్చిన ఉత్తరుల ప్రకారంగా దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ కల్పించాలి ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న మాట్లాడుతూ మన్మధ రావు ప్రమోద్ చక్రవర్తి ఏ విధంగా వాళ్ళు దళితుల క్రైస్తవులను నిర్ధారణ చేయగలిగారు ఆచారాలు ఉన్నాయి అటువంటివి గమనించకుండా దళితులను రిజర్వేషన్ తొలగించాలని చెప్పడం సిగ్గుచేటు ఎందుకు అనగా ఏ కులస్తులైనా సరే క్రైస్తవ మతంలో చేరాలంటే వారు వారు బాప్తిసం తీసుకోవాలి నిబంధనం ప్రకారం అతడు రోజుకు ఏడు పూటలా ప్రార్ధన నిర్వహించాలి ఇంకా కొన్ని ఆచారాలు పాటించాలి అటువంటివి ఏమీ గమనించకుండా ఎటువంటి ఆధారాలు లేకుండా దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ తొలగించాలని డిమాండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధము హాస్యస్ పదము అని బతుకన్న తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న ఐ ఎన్ టి సి యు ప్రెసిడెంట్ బతుకన్న సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మరియు రియజుద్దీన్ కొంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహమ్మద్ హుసేన్ ఆత్మహత్య పై విచారణ జరిపించాలి.



**జూపాడుబంగ్లా: జూన్: 8: (నంది పత్రిక)** కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న గ్రామ రెవిన్యూ అధికారి లేట్ మహమ్మద్ హుసేన్ ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూపాడుబంగ్లా మండల తహసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వో లేట్ మహమ్మద్ హుసేన్ మృతికి సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు .ఆంధ్రపదేశ్ గ్రామ రెవెన్యూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వీఆర్వో లేట్ మహమ్మద్ హుశేన్ మృతికి కారణం అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటసలు మళ్లీ పునారావృతం కాకుండా చూడాలన్నారు. వీ.ఆర్.ఓ ల పై పనిభారం తగ్గించాలనీ ఇతర శాఖల పనులను అప్పగించరాదని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయంను అందజేయాలన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసి, పై సమస్యను ఉన్నత అధికారులకు నివేదిక పంపాలని మరియు మృతిని, కుటుంబ సభ్యులకు తక్షణం ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.జాపాడుబంగ్లా గ్రామ రెవెన్యూ అధికారులు, జూపాడుబంగ్లా మండల తహశీల్దారు చంద్రశేఖర్ నాయక్ మరియు డిప్యూటీ తహశీల్దారు సత్యదీప్ కువినతి పత్రాన్ని అందజేశారు.



# ఇది ఇడ్లీ... ఐటీ ఇంజినీర్ కు శశి థరూర్ క్లాస్!

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ తనదైన శైలిలో మరోసారి సామాజిక మాధ్యమాల్లో సందడి చేశారు. దక్షిణాది సంప్రదాయ వంటకం ఇడ్లీని తినే విధానంపై ఆయన చేసిన చమత్కారపూరిత వ్యాఖ్య ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.బెంగళూరుకు చెందిన యశ్ రావల్లోసా అనే ప్రొడక్ట్ మేనేజర్, తాను ఇడ్లీలను పిజ్జా ముక్కల్లా కట్ చేసిన ఫొటోను 'ఎక్స్'లో వేదికగా పంచుకున్నారు. తన కటింగ్ నైపుణ్యానికి రేటింగ్ ఇవ్వాలని ఆయన నెటిజన్లను కోరారు. ఈ పోస్ట్‌పై శశిథరూర్ వెంటనే స్పందిస్తూ, సాంకేతికతను, వంటను ముడిపెడుతూ సరదాగా సమాధానమిచ్చారు."ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వంటగదిలోకి వెళ్లి డేటాను విభజించడానికి ప్రయత్నిస్తే ఇలాగే ఉంటుంది! దాన్ని 'ఇడ్లీ' అంటారు, 'ఇడ్-స్లైస్' కాదు. ఒకవేళ వారు ఇటాలియన్లు అయ్యుండి, దాన్ని పిజ్జా అని పొరబడితే తప్పు.. ఇడ్లీలను ఇలా ఎవరూ తినరు. (అయితే పిజ్జాపై సాంబార్ వేయడానికి మాత్రం ప్రయత్నించకండి, సరేనా?)" అంటూ థరూర్ పోస్ట్ చేశారు. ఈ సరదా సంభాషణ సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించింది. ఇడ్లీలను ఆవిరిపై ఉడికించి సాంబార్, చట్నీతో కలిపి తినడమే సరైన పద్ధతి అని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. గతంలో ఇడ్లీని ఎవరో రసగుల్లాతో పోల్చినప్పుడు కూడా శశిథరూర్ ఇలాగే స్పందించారు. ఆ సమయంలో ఆయన ఇడ్లీని "వంటల ప్రపంచంలోని గొప్ప ఇంజినీరింగ్ అద్భుతాలలో ఒకటి" అని వర్ణించారు. సామాజిక, సాంస్కృతిక అంశాలపై తనదైన శైలిలో స్పందించే థరూర్.

# వ్యవసాయ యాప్ ద్వారా యూరియా డిఏపి విక్రయం..ఏవో

**అవుకు జూన్ 8నందిపత్రిక** ఈ ఖరీఫ్ 2026 సీజన్ నుండి రైతులకు పారదర్శకంగా ఎరువులను పంపిణీ చేసినందుకు ఏపీ ఏఐఎంఎస్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం ) యాప్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారిని కలిమున్నిసా తెలిపారు.సోమవారం ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా డిఏపి తదితర ఎరువులు రైతు పొలం,పంట వివరాల ఆధారంగా పంపిణీ చేయబడతాయన్నారు. రైతులు తమ పంట వివరాలను రైతు సేవ కేంద్రం సిబ్బందితో ధృవీకరించుకోవాలన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో పంట లేదా సాగు విస్తీర్ణలలో తేడాలుంటే తెలియ జేయలన్నారు. రైతులు తమకు అవసరమగు ఎరువులను రైతు సేవ కేంద్రం,సమీప రిటైలర్ వద్ద, ఇతర మండలాల రిటైలర్ల వద్ద కూడా పొందవచ్చని దీనికోసం ముందుగా రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ నూతన విధానం ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు అందుతాయని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమానికి రైతులందరూ సహకరించాలని ఆమె కోరారు.

# నగరపాలక సంస్థకు 31 వినతులు.

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 8నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 21 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా రాయల్ నగర్ లోని మా ఇంటి వద్ద ఉన్న చెట్టు వలన ఇబ్బంది గా ఉంది పరిష్కరిష్కరించాలని, వరదరాజ నగర్ లోని విశ్వం స్కూల్ ఉన్న రోడ్డు సగం నిర్మాణం చేసి ఆపారు పూర్తి చేయాలని, సంజయ్ గాంధీ కాలనీ లో స్థలం ఆక్రమించి కాంటీన్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తున్నారు తగు చర్యలు తీసుకోవాలని, జూ పార్క్ రోడ్డు నందు తొలగించిన తోపుడు బండ్లు ఇప్పించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, లక్ష్మీపురం కూడలి వద్దు రోడ్డు సమస్య పరిష్కరించాలని, రైతు బజార్, సుందరయ్య నగర్ దోభి కాలనీ, మధురనగర్ అక్కగార్ల గుడి వద్ద భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్రటరీ శ్రీవిద్య, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఉన్నారు.



# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు... ఏవో బి కృష్ణారెడ్డి

**ఎపిఏఐఎంఎస్ ద్వారా ఎరువుల పంపిణీ..**



**జూపాడుబంగ్లా: జూన్ :8: (నంది పత్రిక)** మండల కేంద్రంలోని ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో బి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ దుకాణాల్లో నిల్వ లు విక్రయ రికార్డులు లైసెన్సులు రైతులకు సరఫరా చేస్తున్న ఎరువుల వివరాలను పరిశీలించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే యూరియా అందేలా ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ యాపు ద్వారా విక్రపక్రియను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆధార భూ వివరాల ఆధారంగా ఎరువుల పంపిణీ జరుగుతోందని అక్రమ నిలువలు లేదా రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ 2025 పంట కాలములో నమోదు చేసిన పంట వివరాలు ఆధారంగా రైతులకు యూరియా డిఏపి ఎరువులు పంపిణీ చేనున్నట్లు తెలిపారు. కౌలు రైతులకు కూడా ఈ విధానంలో ఎరువులు ఇస్తామన్నారు. సాగు చేసే ప్రతి వ్యవసాయ భూములకు ఈ విధానంలో ఎరువులు అందిస్తామన్నారు. ఖరీఫ్ 2025 పంట నమోదులో వివరాలన్నీ మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఆర్ ఎస్ కె సిబ్బంది హెడ్ లాగిన్ లో అవకాశం ఉందన్నారు. రైతులు మీరు వేసిన పంటను బట్టి యూరియా డిఎపి మూడు విడుదలగా అందించడం జరుగుతుందని తెలియజేశారు.ప్రతి ఆర్ ఎస్ కే సిబ్బంది విధిగా వారి లాగిన్ లో ముందుగా మండల ఎరువుల డీలర్స్ ని మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా నూతన విధానాన్ని అమలు చేయవచ్చు ఉంటుందన్నారు. రైతులు కూడా సహకరించాలన్నారు.



# రాష్ట్ర యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి నారాలోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు.





## వైసిపి నాయకులు డీఎస్సీ పై విమర్శలు చేయడం తగదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జండా ఎగురవేస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ముందుకు వస్తున్నాయి.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 8 ( నంది పత్రిక )** రాష్ట్ర యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.వైసిపి నాయకులు డీఎస్సీ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో ముందుకువస్తున్నారని,వైసిపి హయంలో రాష్ట్రానికి రావాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని అన్నారు.స్థానిక సంస్థల్లో టీడీపీ జండా ఎగురవేయడం ఖాయం అన్నారు.టీడీపీ ప్రభుత్వ హయంలో అభివృద్ధి ముందుకు సాగిపోతుందని పేర్కొన్నారు.నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు" కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ , టీడీపీ జోన్-5 కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి తో కలిసి నంద్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ఐటీ , విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యాచరణలో భాగంగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ విజయవంతంగా అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. అలాగే యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, అనేక ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా, ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీపై విమర్శలు చేయడం ప్రజలకు ఆశ్చర్యకరంగా ఉందన్నారు.నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి తగ్గట్టుగా యువ నాయకుడు నారా లోకేష్ కూడా సమర్థవంతమైన పనితీరు కనబరుస్తున్నారని, "తండ్రికి తగిన తనయుడు" అని చెప్పక తప్పదని వ్యాఖ్యానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మంత్రులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## కర్నూలు సర్వజన వైద్యశాలలో ఎంతో "అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్‌కు విజయవంతంగా విపుల్ శస్త్రచికిత్స నిర్వహించిన.. సర్జరీ విభాగము".. 10 లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన సమస్య.... "ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా శాస్త్ర చికిత్స విజయవంతం".... "వైద్యులను సత్కరించిన రోగి బంధువులు"..





**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు సర్వజన వైద్యశాలలో అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్‌కు విజయవంతమైన విపుల్ ప్రొసీజర్ ద్వారా శస్త్రచికిత్స......కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జనరల్ సర్జరీ ఆరవ యూనిట్ వైద్యులు విజయవంతంగా విపుల్ శాస్త్ర చికిత్స నిర్వహించి రోగిని కాపాడడం జరిగింది. రోగి శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయిన సందర్భంగా సోమవారం హాస్పిటల్లోని ధన్వంతరి సమావేశ మందిరంలో రోగి బంధువులు హాస్పటల్ సూపర్డెంట్ కు, శస్త్ర చికిత్స నిర్వహించిన అన్ని విభాగాల వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10 లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన సమస్యకు బయట కార్పొరేట్ హాస్పిటల్లో 20 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అలాంటిది ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆసుపత్రిలోనీ సర్జరీ విభాగం అన్ని విభాగాల సమన్వయం తో విజయవంతంగా సర్జరీ పూర్తి చేసిందనీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఎన్నో క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహిస్తుందని తెలిపారు.18 సంవత్సరాల వయసు కలిగిన అమ్మాయి మే నెల 9 తేదీన జనరల్ సర్జరీ విభాగంలో కడుపు నొప్పితో అడ్మిట్ కావడం జరిగింది. అరవ యూనిట్ హెడ్ డాక్టర్ జయరాం సదరు కేసును పరిశీలించి అత్యంత అరుదుగా కనిపించే ప్యాంక్రియాస్ తల భాగంలోని సాలిడ్ సూడోప్యాపిల్లరి ఎపిథీలీయల్ నియోప్లాసం అనే ట్యూమర్ గా అని అన్ని కోణాల్లో రిపోర్ట్ ల ద్వారా నిర్ధారించుకొని ఆరు గంటల పాటు కొనసాగిన అత్యంత క్లిష్టమైన విపుల్ ప్రొసీజర్ లో పాంక్రియాటిక్ గ్యాస్ట్రోస్టమి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్స అనంతరం రోగి వైద్యుల పర్యవేక్షణలో సంతృప్తికరంగా కోలుకుని, సాధారణ ఆహారం తీసుకునే స్థితికి చేరుకోవడం తో 18 రోజుల అనంతరం సోమవారం కేసును డిస్చార్జ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ, సాలిడ్ సూడో ప్యాపిల్లరి ఎపిథీలియల్ నియోప్లాసం అనేది అరుదుగా కనిపించే సమస్య అని డా. జయరాం తెలిపారు. ఈ కేసు విజయవంతం కావడానికి హాస్పటల్ సూపరిండెంట్ సర్జరీ విభాగపు హెచ్ ఓ డి డాక్టర్ హరి చరణ్ సలహా సూచనలు సర్జికల్ ఆంకాలజీ, అనస్తీసియా, ఎండోక్రనాలజీ పలమనాలజీ, రేడియాలజీ జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయం టెక్నికల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఇలాంటి క్లిష్ట సర్జరీలకు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ సరోజన వైద్యశాలలో అత్యంత క్లిష్టమైన అధునాతన సర్జరీలు కూడా అన్ని విభాగాలు సమన్వయంతో విజయవంతంగా చేస్తున్నారని ప్రజలకు కూడా తెలుస్తుంది అని తెలిపారు. ఈ సర్జరీలో ముఖ్యంగా ఆరవ యూనిట్ హెడ్ ప్రొఫెసర్ డా. జంగా జయరాం, అనస్థీషియా ప్రొఫెసర్ డా. రామ్ శివ నాయక్, సర్జికల్ అంకాలజి డా. చైతన్య వాణి,డా. బిసన్న , సర్జరీ విభాగం డా. విజయ శంకర్, డా. జగన్ మొహన్ రెడ్డి, డా. దీప్తి, డా. మీనా మరియు డా. రాథోడ్, డా. జగదీష్ డా. చంద్రకాంత్, డా. ప్రీతి, డా.గౌస్ థియేటర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది కలిసి విజయవంతం చేశారు. ఈ సమావేశంలో స్టేట్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి ఎస్ కే ప్రకాష్ సర్జరీ విభాగపు అధిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ వివిధ విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ ధరలను తగ్గించండి సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాన్యులకు భారంగా అవుతున్న వంట గ్యాస్ ధర లను తక్షణం రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ దంభోళంశ్రీనివాసరావు డిమాండ్ చేశారు సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 9న రాస్తారోకో ను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని (వీధి )వీధులు తిరుగుతూ అనంతరంసూర్యనారాయణ స్వామి గుడి కర్నూలు టు బెంగళూరు ఫ్లై ఓవర్ (గుత్తి పెట్రోల్ బంక్ ) వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలోగ్యాస్ బండ మోస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎడాపెడా గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. యుద్ధాన్ని సాకుగా చూపి చమురు ధరలను ఇప్పటికే భారీగా పెంచేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ పై రూ.8 పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై సుమారు రూ.1300 పెంచేసిందన్నారు. తాజాగా ఎల్ పి జి గ్యాస్ ధర ను రూ.29 పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. మన కళ్ళ ముందర మనరాష్ట్రంలో ( కేజీ బేసిన్) కృష్ణా, గోదావరి నదులలో లభ్యమవుతున్న గ్యాస్ నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకుపోవడం దారుణము కనుక ప్రజలందరూ ఏకమై రేపు జరుగు ప్రస్తారోకో ను జయప్రదం చేయాలని అన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంజనేయులు నాగరాజు రబియా గిద్దయ్య చారి మల్లేశ్వరి గౌరీ సులోచన రమణ నబిసా మద్దిలేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన యానంలో స్నేహం శ్వాస వంటిది

**నంది పత్రిక:** "స్నేహం ఓ వరం స్నేహాని కన్న.మిన్న లోకాన లేదురా" అన్న మహాకవి వాక్య స్నేహం యొక్క ప్రాముఖ్యతను చాటుతుంది. స్నేహం అద్భుతమైంది.నిజమైన మిత్రులకు ఉంచిన ఆస్తి లేదు . స్నేహానికి ఎల్లలు లేవు అది సరిహద్దులనుచేరిపివేస్తుంది .మంచి మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యం ఉంటుంది. మనోధైర్యానికి మంచి మిత్రుడు తోడు నీడగా వుంటాడు. కల్లా కపటం ఎరుగని స్నేహం కలకాలం నిలిచి ఉంటుంది.జీవితం స్నేహంలి జీవితమనే ఉద్యానవనం లో అందమైన పుష్పం స్నేహం. హృదయపు తలుపులను ఒక సారి తడితే మాధుర్యం అంతా హృదయములో గుబాలిస్తుంది.ప్రతిఫలాన్ని ఆశించని స్నేహ బంధంలిమొగ్గలా ప్రారంభమై మహా. వృక్షం లా ఎదిగి జీవితాంతం తోడునిస్తుంది. ఇద్దరు వ్యక్తులకు ఇరువురి మనసులకు సంబంధించిన స్నేహం తర తరాలకు తీపిని పెంచుతుంది.బంధాల పటిష్టత స్నేహంలికుటుంబాల మధ్య ఆత్మీయత అనురాగం అభిమానం ఆదరణ గౌరవం పటిష్ఠమైన సంబంధాల ను బలోపేతం చేస్తుంది. సమ కాలిన సమాజం మార్పులకు కాలానికి అతీతంగా మైత్రి మధురిమ ను పెంచుతుంది.కష్ట సుఖాల్లో అండ స్నేహంలికన్న వారితో కట్టుకున్న.వారితో తో బట్టువులతో చెప్పుకో లేని విషయాలను మిత్రులతో చెప్పుకోవడం స్నేహం గొప్పదనం కష్ట సుఖాల్లో అండగా ఉండేవారు నిస్వార్థంగా సాయం అందించే వారు నిజమైన మిత్రులు.స్నేహం అనేది వివరించడం కష్టంలి స్నేహం స్కూల్లో నేర్చుకునేది కాదు. స్నేహం యొక్క అర్థం నేర్చుకోక పోతేలిమీరు ఏమినేర్చుకోలేరులిమహమూద్ అలీ.స్నేహం ఓ మధురానుభూతి.వయసుతో నిమిత్తం లేదు ఆట పాటలాడే బాల్యం నుండి వృద్ధాప్యం వరకు అందరిలో స్నేహ భావంతో వుంటుంది. స్నేహాను భూతిని అనుభవిస్తేతెలుస్తుంది.ఆస్వాదిస్తే అర్థం అవుతుంది. సృష్టి స్నేహం సృష్టిలో నా అనేవారు బంధువులు లేని వారు ఉంటారేమో కానీ స్నేహితులు లేని వారు ఉండరు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు బాధలు స్నేహితులతో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని మనసుకు కలిగిన ఒత్తిడిని తగ్గించూ కుంటారు ఓదార్పు పొందుతారు. జీవితాన్ని ఆశావహ దృక్పథం వైపు మళ్ళించే గొప్ప శక్తి స్నేహానికి వుంది.స్నేహం ప్రకృతిలి స్నేహం ప్రకృతి వంటిది. అధి అహల్లధం తో పాటు అనశీదాన్ని హాయిని ఇస్తుంది. కష్టాల్లో నేను ఉన్నాను అని బరోసా ఇస్తుంది. జీవన ప్రయాణంలో స్నేహం శ్వాస వంటిది. స్నేహం తీయనైనది.మనిషి జీవితంలో అమ్మ ప్రేమ మొదటి స్థానం స్నేహం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. స్నేహితులతో కలిసి వుంటే కలిగే సంతోషం సంతృప్తి ఆనందం విలువైనది.మార్కెట్లో కొంటె దొరకనిధి స్నేహశీ.స్వచ్ఛత నమ్మకం సత్యసందత మంచి ప్రవర్తన పారధర్శనికథ తో కూడినపవిత్రమైన స్నేహం ఉండాలి .అలాంటి స్నేహం జీవితానికి ఆనందాన్ని ఇస్తుంది.స్నేహితుల కోసం జూన్ 8 ఉత్తమ స్నేహితుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఐ'రా'స సభ్యదేశాలు ఉత్తమ స్నేహం గురించి స్నేహితులతో గడిపిన సమయం జీవితములో స్నేహం విలువ స్నేహం నిర్వహించే బహుముఖ పాత్ర గుర్తించి స్నేహ సంబంధాల ప్రాధాన్యత.గురించి అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ దేశాల మధ్య స్నేహ సౌభ్రాతృత్వ సౌహార్ధతతో కూడిన శాంతి సహనం సంఘీభావం సామరస్య వాతావరణాన్ని సృష్టించి ప్రపంచ్చాన్ని వసుదైక కుటుంభ ఆవిర్భావానికి స్నేహితుల దినోత్సవం దోహద పడుతుందని ఆశిద్ధాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరంకరీంనగర్(జూన్8న జాతీయ ఉత్తమ స్నేహితుల దినోత్సవం)



## "చినుకు పడితే చాలు.. చెరువును తలపిస్తున్న శి రివెళ్ల సీసీ రోడ్డు"



### రెండేళ్లు గడిచినా పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు నిత్యం అవస్థలు పడుతున్న వాహనదారులు, పాదచారులు

**సిరివెళ్ల (నంది పత్రిక)**ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ప్రజల మౌలిక సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిరివెళ్ల మెట్ట నుంచి రుద్రవరం వెళ్లే ప్రధాన రహదారిలో,పోలీస్ స్టేషన్ సర్కిల్ మరియు ప్రభుత్వ హైస్కూల్ సమీపంలో ఉన్న సీసీ రోడ్డు అధ్వాన్నంగా మారింది. కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్డుపై భారీగా నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వర్షపు నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డంతా చెరువును తలపించేలా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ప్రజలు ఏ వైపు వెళ్లాలో తెలియక ప్రమాదాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోవాల్సిన అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని,ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు ప్రజలను గుర్తు చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శిరివెళ్లలో ఈ రహదారికి మరమ్మతులు చేయాలంటే దేవుడే రావాలా?"అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి,వీలైనంత త్వరగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని శిరివెళ్ల ప్రజలు కోరుతున్నారు.



# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం










## : జిల్లా ఇన్‌చార్జి మంత్రి

**ప్రతి శాఖ పనితీరులో క్రమంగా మెరుగుదల కనిపించాలి**

**ప్రభుత్వ కృషికి అనుగుణంగా అధికారులు ఫలితాలు చూపాలి**

**ప్రజాసేవలో జవాబుదారీతనం, పనితీరులో పురోగతి తప్పనిసరి**

**రాష్ట్రంలోనే జిల్లాను నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు సమష్టి కృషి అవసరం**

**సంక్షేమ పథకాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలి**

**క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అసలైన విజయ ప్రమాణం**

**నంద్యాల బ్యూరో,జూన్ 08(నంది పత్రిక):–** ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడం ప్రతి అధికారి బాధ్యత అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన వ్యవసాయం, ఉద్యానవనం, తాగునీరు, జలవనరులు, పబ్లిక్ హెల్త్, అటవీ శాఖ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి, ప్రజాసేవ, పరిపాలనలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశాలు కేవలం పనుల పురోగతిని అంచనా వేసేందుకు మాత్రమే కాకుండా అధికారుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చూపుతున్న అంకితభావం, కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధిస్తోందని, దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతోందని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, పెద్ద పారిశ్రామిక సంస్థలు తక్కువ సమయంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా గుర్తించడం ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పుట్టపర్తిలో ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రజా సేవల అందజేత, వివిధ శాఖల పనితీరుపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విద్యుత్ రంగంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి నేడు వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాలకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించే స్థాయికి చేరుకున్నామని అన్నారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంలో అధికారులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజాసేవను బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని, రైతులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు వంటి సాధారణ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి అధికారి తన పనితీరును నిరంతరం మెరుగుపరుచుకుంటూ ప్రతి నెలా కొంతైనా పురోగతి సాధించేలా కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఏర్పడుతున్న సానుకూల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి ప్రతి నెలా సమీక్షిస్తున్నారని, అధికారుల పనితీరు నిరంతరం మెరుగుపడాలి తప్ప తగ్గకూడదని స్పష్టం చేశారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందించిందని, గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయడంతో కొత్త పనుల అమలుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తున్న నేపథ్యంలో అధికారులు కూడా వేగవంతంగా స్పందించి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. పనితీరులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తగిన చర్యలు తప్పవని, భవిష్యత్ పోస్టింగ్‌లు, బదిలీలు కూడా పనితీరు ఆధారంగానే నిర్ణయించబడతాయని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ రేషన్ డీలర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించకపోవడం, సరుకుల పంపిణీలో తేడాలు ఉండటం వంటి అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం తరహాలో రేషన్ పంపిణీ వ్యవస్థలో కూడా అధిక ప్రజా సంతృప్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదాముల నుంచి తక్కువ బరువుతో సరుకులు అందుతున్నాయనే డీలర్ల ఫిర్యాదులపై స్పందిస్తూ, వేయింగ్ స్కేల్స్ ద్వారా బరువు ధృవీకరించి, ప్రింటెడ్ రశీదులతోనే సరుకులను లోడ్ చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది పనితీరును మెరుగుపరిచే బాధ్యతను జాయింట్ కలెక్టర్ తీసుకోవాలని సూచించారు. అన్నా క్యాంటీన్ల పనితీరు రాష్ట్ర స్థాయిలో మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలపై సమీక్షిస్తూ ప్రజల సంతృప్తి శాతం క్రమంగా తగ్గుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, బస్ డిపోలలో మరుగుదొడ్లు, తాగునీరు, సీటింగ్ సౌకర్యాల కొరతతో పాటు సర్వీసులు సమయానికి అందకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. జిల్లాలోని బస్ డిపోలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు కేవలం విధులు నిర్వహించడం కాకుండా సంస్థకు విలువను జోడించేలా పనిచేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ఎఫ్–లైన్ సర్వే పనితీరు గత ఏడాదితో పోలిస్తే మెరుగుపడిందని పేర్కొంటూ, రవాణా శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా విశ్లేషించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు వివరించగా, వాటికి ఆమోదం లభిస్తే డ్రైవింగ్ టెస్టుల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై మాట్లాడుతూ తాగునీరు, గృహనిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను సానుకూల, ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌లుగా వర్గీకరించి పనితీరును అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని, అదే విధంగా అధికారులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, చిన్న అభివృద్ధి పనుల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాల్లో ఎన్ని వీధి దీపాలు పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదనే అంశాలపై సమగ్ర చెక్‌లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆర్డీఎస్ఎస్ (=ఖూూ) పథకం కింద చేపట్టిన ప్రతి ఫీడర్ పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు లేదా చెట్లు కూలి సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి కొత్త పథకాలు మంజూరు కావాలంటే ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను శాతం వంద పూర్తి చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి




మాట్లాడుతూ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో జిల్లాలో దాదాపు 9,340 పెండింగ్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొంటూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీశైలం, నంద్యాల జిల్లాల్లో విద్యుత్ లైన్ల అప్‌గ్రేడేషన్, సబ్‌స్టేషన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు అటవీ శాఖ అవసరమైన అనుమతులను ప్రాధాన్యతతో మంజూరు చేసి సానుకూల సహకారం అందించాలని కోరారు. అలాగే పాత విద్యుత్ లైన్ల ఆధునీకరణకు అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన జారీ అయ్యేలా చూడాలని సూచించారు. శ్రీశైలం – దోర్నాల రహదారిపై ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రోడ్డు పక్కన ఉన్న బర్మ్‌ను సురక్షితంగా నిర్వహించాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. ఈ విషయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో సంజామల మండలంలోని ఎగ్గోని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ సంబంధిత పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ అంశంపై ఎంఆర్ఓతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న పనులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో గోస్పాడు ప్రాంతంలో 9 సెం.మీ., నంద్యాలలో 4 సెం.మీ. వర్షపాతం నమోదైందని, డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, బనగానపల్లి ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 6,87,663 మంది పురుషులు, 7,17,497 మంది మహిళలు, 283 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఓటర్ల సమస్యల పరిష్కారం కోసం 1950 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 7 ఆర్టీసీ డిపోల ద్వారా రోజూ సుమారు 22 వేల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. అలాగే జిల్లాలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, ఇప్పటివరకు 11,500 టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి గడివేముల, పాణ్యం మండలాలకు సకాలంలో సాగునీరు అందడంతో మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. గడివేముల ప్రాంతంలో మరింత ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లో–వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ బస్టాండ్‌కు రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆర్టీసీ డిపోలకు ఆదాయ వనరులు పెంచి అభివృద్ధికి వినియోగించే అవకాశాలు కల్పించాలని కోరారు. ఎరువుల వినియోగ నియంత్రణ, రైతులకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పనులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు. ఆర్డీఎస్ కింద మిగిలిన గ్రామాలను ఫేజ్–2లో చేర్చాలని సూచించారు. కొలనుభారతి దేవస్థానానికి త్రీఫేజ్ విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుదోర్నాల రహదారిని విస్తరించి రాకపోకలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలని కోరారు.













# పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించండి

**వామపక్ష పార్టీలు**




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని కోరుతూ జూన్ 9వ తారీఖున రాజ్ విహార్ సెంటర్లో జరిగే రాస్తారోకోను జయప్రదం చేయండి వామపక్షా పార్టీల పిలుపు వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలోని 23వ వార్డు శ్రీరామ నగర్ లో పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు కరెంటు చార్జీలు ఇంటి పన్నులు తగ్గించాలని మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మించాలని కర్నూలు జిల్లా అభివృద్ధికి పదివేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ నిరసన ర్యాలీ ప్రచార క్యాంపెయిన్ జరిగింది ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేసిన భారాలు తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ శ్రీరామ నగర్ భగత్ సింగ్ గ్రంథాలయం నుండి ర్యాలీ ప్రారంభమై పాత పిండి లైను సిఎస్ఐ చర్చి లైన్ శివాలయం నాగుల కట్ట రామాలయం సచివాలయం లైన్ మీదుగా సికాంప్ సెంటర్ ను చేరుకొని ముగింపు చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి 23వ వార్డు శాఖ కార్యదర్శి కె.వి జనార్దన్ రావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి టి రాముడు సిపిఐ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు సిపిఐ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్ లు కార్యక్రమానికి విచ్చేసి ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు కావస్తున్నది నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ భారతదేశ సంపదనంతా కూడా బడా పెట్టుబడుదారులు కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నాడు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు ప్రభుత్వ ఉద్యోగులు కార్మికుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కార్మిక హక్కులు హరిస్తూ లేబర్ కోడ్స్నుతీసుకువచ్చారు అచ్చా దిన్ అచ్చా దిన్ వస్తుందని పత్రికల్లో మీడియా ద్వారా ఉపన్యాసాలు చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నాడు ఇది చాలా దుర్మార్గం అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు బిజెపి ప్రభుత్వం వచ్చినప్పుడు 55 రూపాయలు లీటరు ధర ఉండేది బిజెపి పరిపాలనలో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి 70 రూపాయలు లీటర్ పై అదనపు భారం ప్రజల పైన వేశారు 450 రూపాయలు ఉన్నటువంటి వంటగ్యాస్ ధర 1000 రూపాయలు చేశారు అంటే గ్యాస్ పైన ఒక సిలిండర్ కు 550 రూపాయలు అదనంగా పెంచారు ఈ రకంగా ప్రజల పైన మోయలేని భారాలు వేస్తూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు ఇది చాలా అన్యాయం అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు వేస్తూ ఉంటే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ధరలు తగ్గించండి అని కోరే పరిస్థితి లేదు ఎందుకంటే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు మహానాడు సభలో కూడా ప్రజల పైన పడుతున్న ధారాల గురించి ఒక్క మాట అంటే ఒక్కమాటకూడా మాట్లాడకపోవడం చాలా అన్యాయం అన్నారు రాష్ట్ర ప్రజలకు స్మార్ట్ మీటర్లు పెట్టి కరెంటు చార్జీలు విపరీతంగా పెంచాలనే ఆలోచన చేయడం చాలా దుర్మార్గం అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు ఆదాయాలు తెచ్చే ఆలోచనలు మానుకొని కరెంటు చార్జీలు ఎలా తగ్గించాలని ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్నులు వేయకుండా మార్కెట్ విలువ ఆధారంగా ఇంటి పన్నులు పెంచడం ప్రతి సంవత్సరం 15% శాతం పెంచుతూ ప్రజల పైన మోయలేని పన్నుల భారాన్ని వేస్తున్నారు ఈ భారాలను తగ్గించాలని మార్కెట్ విలువ ఆధారంగా కాకుండా అద్దె విలువ ఆధారంగా పన్నులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు కర్నూలు నగర లో మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మించి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా శివారు ప్రాంతాల ప్రజలకు త్రాగునీరు అందించాలని మౌలిక వసతులు కల్పించాలని కర్నూలు జిల్లా అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలని వారు కోరారువామపక్షపార్టీలఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వంటగ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ జూన్ 9వ తారీకు ఉదయం 10 గంటలకు రాజ్ విహార్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించబడుతుంది. రాస్తారోకాలో కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఎస్ అజ్మత్ మునిస్వామి రంగయ్య ఆర్ రాజు సవరన్న వీ రాజు జిఆంజనేయులు వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కుమార్ నగర కౌన్సిల్ మెంబర్స్ ప్రసాదు అశోక్ శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలపై రైతులకు నమ్మకమైన విశ్వాసాన్ని పెంపొందించేందుకే ఏపీ ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ సేవలు.

**గిరీష్. ఏ డి ఏ నందికొట్కూర్.**



**నందికొట్కూరు జూన్ 8(నంది పత్రిక )** రైతులకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత జవాబుసారీ తనం మరియు సాంకేతిక ఆధారిత సేవలు అందించాలన్న ప్రభుత్వము లక్ష్యం కార్యక్రమంలో సోమవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణ సముదాయాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు గిరీష్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఏపీఐఎంఎస్ యాప్ 2.0 ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆరు బస్తాల యూరియా అందజేశారు. ఈ సందర్భంగా ఏడిఏ గిరీష్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించేందుకు, పంపిణీలో పారదర్శకత జవాబుదారితనంగా రైతులకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతుల కూడా ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరిస్తూ డిజిటల్ విధానాల ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, శ్రీ లక్ష్మి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత గుజ్జుల పోలీస్ వారు నాయుడు, దుకాణ భాగస్వాములు వెంకటేశ్వర్లు, మాండ్ల నారాయణ, గుజ్జుల గణేష్ నాయుడు, దుకాణ సిబ్బంది కిషోర్, బోయ శ్రీకాంత్, శివన్న, ఎరువుల డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని( శానిటేషన్ ) పద్మావతి ఏజెన్సీని రద్దు చేయాలి సిపిఐ




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని శానిటేషన్ ఏజెన్సీ కార్యాలయం ముందు మరియు సూపర్డెంట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగినది ధర్నా కార్యక్రమానికి సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు దాదాపు 15 నుంచి 20 సంవత్సరాలు గా పనిచేసిన కార్మికులు సూపర్వైజర్లను దాదాపు 62 మందిని తొలగించడం చాలా దారుణమని తొలగించిన వారి స్థానంలో కొత్త వారిని తీసుకొని వారి నుండి లక్ష రూపాయల నుండి 3 లక్షల దాకా వసూలు చేసి కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడిన పద్మావతి ఏజెన్సీని తక్షణమే రద్దుచేసి రాష్ట్రంలో ఎక్కడ టెండర్లు లో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని గతంలో కూడా అనేక ఏజెన్సీలు మారాయని మారిన సందర్భంగా ఏ ఏజెన్సీ కూడా కార్మికులను తొలగించకుండా అదనంగా పెంచుకొని కార్మికుల్ని ఎక్కించుకునేవారు అలాంటిది అనేక సంవత్సరాలుగా సేవలం అందించిన పేదలను తొలగించడం దారుణమని పద్మావతి ఏజెన్సీ ఆగడాలను అరికట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని స్థానిక అధికారులైన సూపర్డెంట్ గాని స్పెషలాఫీసర్ గాని ఏజెన్సీ పైన ఏమాత్రం చర్యలు తీసుకోకుండా వారు ఇచ్చిన మామూల మత్తులో తుగుతున్నారని సూపర్డెంట్ పైన కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా పద్మావతి ఏసీ ఆగడాలు ఆపకపోతే ఏజెన్సీ కార్యాలన్నీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమం అనంతరం కలెక్టర్ ఆఫీస్ లోని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కి ఏజెన్సీ అవినీతి అక్రమాల పైన ఆగడాల పైన తగు విచారణ చేయించాలని తొలగించిన పేదలందరినీ విధుల్లోకి తీసుకోవాలని సమాన పలికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని వారి సందర్భంగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించడం జరిగినది కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు నల్లన్న భద్ర కుమార్ రామాంజి గౌడ్ మాణిక్యం గిడ్డరెడ్డి మద్దిలేటి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రం తెరిచి సిబ్బంది గైర్హాజరు అన్న ఆరోపణలు..

### చిన్నారులు లేక వెలవెలబోయిన అంగన్వాడీ




**పోరుమామిళ్ల, జూన్ 8( నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని కృపానగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పలు అనుమానాస్పద పరిస్థితులు కనిపించాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉదయం సుమారు 10 గంటల సమయంలో కేంద్రాన్ని పరిశీలించగా, ఒక్క విద్యార్థి కూడా కనిపించకపోవడం, గదులు ఖాళీగా ఉండటం గమనార్హం. అంగన్వాడీ టీచర్ కేంద్రాన్ని తెరిచి అనంతరం అక్కడ లేకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అంతేకాకుండా కేంద్రం వరండాలో ఒక మంచం కనిపించడం కూడా చర్చనీయాంశంగా మారింది. అంగన్వాడీ కేంద్రం చిన్నారుల విద్య, పోషకాహార కార్యక్రమాల కోసం ఉద్దేశించబడిన ప్రదేశం కాగా, అక్కడ మంచం ఎందుకు ఉంచారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆ మంచాన్ని ఏ అవసరాల కోసం ఉపయోగిస్తున్నారు? అది అధికారిక అవసరానికా లేక ఇతర ప్రయోజనాల కోసమా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని గ్రామస్తులు అంటున్నారు. అంగన్వాడీ సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగా కేంద్ర ప్రాంగణం స్థానికుల వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడుతోందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో ఇటువంటి పరిస్థితులు కనిపించడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సూపర్వైజర్, సీడీపీవో (జణూా), ఐసీడీఎస్ అధికారులు కేంద్రాన్ని తనిఖీ చేసి వాస్తవాలను వెలికితీయాలని, ఏవైనా అక్రమాలు లేదా విధుల పట్ల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ప్రజాస్వామ్య హక్కుల్ని హరించే బిజెపి ఆర్ఎస్ఎస్

### ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సిపిఐ నాయకులపై ఆర్ ఎస్ ఎస్ గుండాల దాడులను ఖండించండి..

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు.



**నంద్యాల ప్రతినిధి. జూన్ 08 . (నంది పత్రిక ):**ఢిల్లీలో జంతర్ మంతర్ వద్దా కాక్రోచ్ జనతా ( సిజేపి) జరుగు నిరసనకు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి అనీ రాజా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జాతీయ కార్యదర్శి నిషా సిద్దు ఏఐ వైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు సంఘీభావం తెలపడానికి వెళితే ఆర్ఎస్ఎస్ మూకలు అనీ రాజాపై అక్కడున్న సిపిఐ నాయకులు పై దాడులకు పాల్పడ్డారు దీన్ని తీవ్రంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు. ఖండించారు.నంద్యాల పట్టణంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుబంధం సంఘాలైన ఆర్ఎస్ఎస్ మూకలు పై కేసులు పెట్టి వారిని జైలు పంపించాలని.కాక్రోచ్ జనతా పార్టీ నీట్ ప్రశ్న పత్రాలు లీకైన దానికి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలిపితే బిజెపి ప్రభుత్వం ఆర్ ఎస్ ఎస్ గుండాలతో ఇటువంటి దాడులకు పాల్పడుతూ రాజ్యాంగం ఇచ్చే హక్కులను ఉల్లంఘిస్తూ స్వేచ్ఛ సమానత్వాన్ని అనగ దొక్కుతూ ప్రశ్నించేవారి ని గొంతు నొక్కి ఊపా చట్టం క్రింద కేసులు పెడుతూ జైలు పంపిస్తున్నారని విమర్శించారు.బిజెపి దాని అనుబంధ ఆర్ ఎస్ ఎస్ గుండాలు సిపిఐ నాయకులు గొంతును నొక్కాలనుకోవడం మీ తరంకాదని . 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని నేడు ఉద్యోగాలు ఎక్కడివి అని అడిగితే వారిపై దాడి చేయడం దురదృష్టంకరమని ఈ దాడిని సిపిఐ నంద్యాల జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# ఉయ్యాలవాడ తలారి 'రౌడీయిజం'

# పంట నమోదు బస్టాండ్‌లో..

# నిలదీస్తే బూతుల పర్వమా?!

**జర్నలిస్ట్‌పై జేబురౌడీలా పడ్డ 'సేవకుడు'**

**విజయుడు: ఫోన్ లాక్కొని, అనుచరులతో దాడికి యత్నం!**

**కలెక్టర్, ఎస్పీ పర్మిషన్ ఉంటేనే ఫోటోలు తీయాలా? తలారి 'సొంత రాజ్యాంగం'పై ముక్కున వేలేసుకుంటున్న జనం!**

**ఖాకీల దెబ్బకు దిగొచ్చిన గర్వం.. ఎఫ్ఐఆర్ నమోదు! కలెక్టర్ .. ఈ 'అవినీతి తిమింగలాన్ని' సస్పెండ్ చేయండి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలు ఎంతలా భ్రష్టుపట్టిపోతున్నాయో, కిందిస్థాయి సిబ్బందికి అధికార అహంకారం ఏ రేంజ్‌లో తలకెక్కిందో చెప్పడానికి ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడలో జరిగిన ఈ అరాచకమే సజీవ సాక్ష్యం! సమాజంలో జరుగుతున్న అక్రమాలను వేలెత్తి చూపడమే ఆ జర్నలిస్ట్ చేసిన నేరమా? నిబంధనల ఉల్లంఘనను కెమెరాలో బంధిస్తే ఒక ప్రభుత్వ నౌకరు వీధి రౌడీలా ప్రవర్తించాలా? జర్నలిస్ట్‌పై బూతుపురాణంతో విరుచుకుపడి, భౌతిక దాడికి తెగబడ్డ స్థానిక తలారి (గ్రామ సేవకుడు) విజయుడి దౌర్జన్యకాండ ఇప్పుడు కర్నూలు జిల్లావ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది.

**పొలాలు వదిలి.. బస్టాండ్ అడ్డాగా సాగిన 'దగా'**

గత ఏడాది అక్టోబర్ 6వ తేదీ ఉదయం 7:30 గంటల సమయం.. రైతుల పొలాల్లో తిరిగి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి చేయాల్సిన అత్యంత కీలకమైన 'పంట నమోదు' (క్రాప్ బుకింగ్) కార్యక్రమాన్ని సదరు తలారి విజయుడు ఉయ్యాలవాడ గ్రామ బస్టాండ్ సెంటర్‌లో కూర్చొని దర్జాగా, తూతూమంత్రంగా కానిచ్చేస్తున్నాడు. ప్రభుత్వ ఆశయాలకు నడిరోడ్డుపై తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ పెద్ద దగాను స్థానిక జర్నలిస్ట్ మల్లికార్జున గమనించారు. నిబంధనల ఉల్లంఘనను సాక్ష్యాలతో సహా నిరూపించేందుకు తన మొబైల్ ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు తీశారు.గుమ్మడికాయ దొంగలా ఉలిక్కిపాటు.. జర్నలిస్ట్‌పై వీధిరౌడీలా దాడితాను చేస్తున్న లీలలు ఎక్కడ పైఅధికారులకు తెలిసి తన ఉద్యోగం ఊడుతుందోనన్న భయంతో తలారి విజయుడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. తప్పు ఒప్పుకోవాల్సింది పోయి, 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్లు.. జర్నలిస్ట్ మల్లికార్జునపైకి లంఘించి ఆయన చేతిలోని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నాడు. తాను జర్నలిస్ట్‌నని, ఫోన్ ఇవ్వాలని కోరినప్పటికీ.. కనీస సంస్కారం, ప్రభుత్వ ఉద్యోగి అనే విచక్షణ మరిచి, అందరి ముందూ అత్యంత నీచమైన పదజాలంతో బూతుపురాణం అందుకున్నాడు. అంతటితో ఆగకుండా, తన వెనుక ఉన్న 'బ్యాక్‌గ్రౌండ్' చూపిస్తానంటూ, తన అనుచరులను ఉసిగొల్పి జర్నలిస్ట్‌పై భౌతిక దాడికి సైతం తెగబడ్డాడు.

**తలారి 'సొంత' చట్టాలు** "పంట నమోదును రికార్డు చేయాలంటే కలెక్టర్, పోలీసుల పర్మిషన్ ఉండాలి.. లేకపోతే కుదరదు" అంటూ సదరు తలారి విజయుడు కొత్త చట్టాలు మాట్లాడటం చూస్తుంటే, అతని అజ్ఞానానికి, లోపల జరుగుతున్న పెద్ద అక్రమాలకు అద్దం పడుతోంది. ప్రభుత్వ కార్యక్రమాలను కవర్ చేసే జర్నలిస్టులకే పర్మిషన్లు కావాలంటున్న ఈ మేధావి.. పొలాలు వదిలి బస్టాండ్‌లో క్రాప్ బుకింగ్ చేయడానికి ఏ కలెక్టర్ పర్మిషన్ ఇచ్చారో సమాధానం చెప్పాలి! ఇందులో ఏదో పెద్ద కుంభకోణమే దాగి ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఖాకీల షాక్.. పోలీస్ స్టేషన్‌లో 'ఎఫ్ఐఆర్' నమోదు!** ఈ అరాచకంపై బాధితుడు మల్లికార్జున వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయపోరాటానికి దిగారు. జర్నలిస్ట్‌పై దౌర్జన్యం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని భావించిన పోలీసులు ప్రాథమిక విచారణ జరిపారు. తలారి విజయుడి దౌర్జన్యం, బూతుల పర్వం, బెదిరింపులు నిజమేనని తేలడంతో



అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి గట్టి షాక్ ఇచ్చారు. చట్టం ముందు ఏ రౌడీజం సాగదని పోలీసులు నిరూపించారు.

**కలెక్టర్ యాక్షన్ ఏంటి..? తక్షణమే సస్పెండ్ చేయాల్సిందే!**

ఈ దౌర్జన్యకాండపై బాధితుడు సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. "ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకంగా పంట నమోదు చేస్తూ, పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నారనే అనుమానంతోనే నాపై దాడి చేశారు" అని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదు చేసినందున, ప్రభుత్వ నిబంధనలను నడిరోడ్డుపై ఖూనీ చేసి, విలేకరిపై దాడికి తెగబడిన సదరు తలారి విజయుడిని తక్షణమే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని, శాఖాపరమైన విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు మరియు బాధితుడు జిల్లా కలెక్టర్‌ను బలంగా డిమాండ్ చేస్తున్నారు.

## బనగానపల్లె సబ్ జైలు హెడ్ వార్డర్ పై చీటింగ్ కేసు

### పెట్రోల్ బంక్ నుండి రూ.74లక్షలు కాజేసి మోసగించినట్లు తోటి ఉద్యోగి పిర్యాదు




**బనగానపల్లె జూన్ 8నందిపత్రిక** బనగానపల్లి సబ్ జైల్లో హెడ్ వార్డెన్ గా పనిచేసిన రామచంద్ర రెడ్డి అనే ఉద్యోగి పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ సోమవారం తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఆయన ఈ విధంగా వివరించారు. రామచంద్రారెడ్డి 2022 నుంచి 25 వరకు బనగానపల్లె సబ్ జైల్లో హెడ్ వార్డన్ గా విధులు నిర్వహించి బదిలీపై ప్రస్తుత ఆళ్లగడ్డ సబ్ జైలు వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నాడని అయితే ఆయన ఇక్కడ పనిచేసిన సమయంలో సబ్ జైలు ద్వారా ప్రభుత్వం నుండి నడపబడుచున్న హెచ్ పి సి ఎల్ పెట్రోల్ విక్రయం ద్వారా వచ్చిన నగదును ప్రభుత్వానికి చెల్లించకుండా ప్రభుత్వాన్ని మోసగించాడని నూతనంగా వచ్చిన సూపరిండెంట్ యోగేష్ కుమార్ ఫిర్యాదు చేశాడని తెలిపారు.ఆయన బంకులో పనిచేస్తున్న బాయ్స్ ద్వారా ప్రతి రోజు వచ్చిన మొత్తాన్ని తన ఫోన్ పే అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయించుకుని ఆ డబ్బులు కాజేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మొత్తం 74 లక్షలని పేర్కొన్నారని తెలిపారు.రామచంద్రారెడ్డి పై గతంలో కూడా కొన్ని కేసులు ఉన్నాయని అందువల్ల ఆయనపై పూర్తిగ దర్యాప్తు చేసిన అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుంటామని సీఐ వివరించారు.

## ఏపీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి హేమలత ఆధ్వర్యంలో ఏపీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద భూమి మరియు పంట వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవా చూసుకుని ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారు సిబ్బందికి ముందుగానే తెలియపరచాలి. రైతు వివరాలు ధ్రువీకరించి జాబితాను సిబ్బంది రైతు సేవ కేంద్రాల్లో ప్రదర్శనలో ఉంచుతారని తెలిపారు. రైతులు యూరియా మరియు డిఏపి రైతు సేవ కేంద్రం మరియు ప్రైవేటు ఎరువుల దుకాణాల వద్ద కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఆర్ ఎస్ కె జాబితాలో తమ పేర్లు ఉంటేనే అవకాశం ఉంటుందని రైతులు అందరూ స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు. ఈరోజు జిఎంఆర్ ఆగ్రో ఏజెన్సీస్ ఆత్మకూరు నందు ఆత్మకూరు మరియు కొత్తపల్లె మండలాల రైతులకు ఏపీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎకరానికి డిఏపి ఒక బస్తా మరియు యూరియా నాలుగు బస్తాలు అందజేశారు .మొదటి విడతగా ఎకరానికి యూరియా ఒక బ్యాగు , డి.ఏ. పి ఒక బ్యాగు చొప్పున 20 రోజుల గడువు తర్వాత రెండవ బస్తా ఇస్తున్నామని తర్వాత మళ్లీ 20 రోజుల గడువు తర్వాత మూడవ బస్తా ఇవ్వడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అ ధికారి సతీష్ బాబు పాల్గొనడం జరిగింది.




# సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 17 అర్జీలు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న అర్జీల పరిష్కారంలో జాప్యం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ప్రాంతాన్ని సందర్శించినప్పుడు సమస్యను పూర్తిగా గ్రహించి, పరిష్కారం కనుగొనడం సులభమవుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు శాశ్వతంగా పరిష్కరించి, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచుదామని కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ & ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ఇంచార్జ్ సిటి ప్లానర్ వై.వి. వెంకటరమణ, ఆర్వో స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...





## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 112 ఫిర్యాదులు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) తన కుమారుడు సూర్యనారాయణకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి ఇద్దరు మహిళలు రూ.3 లక్షలు తీసుకుని మోసం చేశారని పత్తికొండకు చెందిన షేకమ్మ ఫిర్యాదు చేశారు..

2) ఈడిగ నరసింహులు గౌడు గ్రామంలో ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద సుమారు 40 మంది నుండి లక్షలలో అప్పులు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడుతున్నాడని కర్నూలు మండలం , జి. సింగవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి, చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ నారాయణ, కురవరాజు తదితరులు ఫిర్యాదు చేశారు.

3) కడపకు చెందిన గంజికుంట సురేఖదేవి ఒకేషనల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి రూ.6 లక్షలు తీసుకుని మోసం చేసిందని కర్నూలు, శ్రీరామనగర్‌కు చెందిన చిన్నపుల్లయ్య ఫిర్యాదు చేశారు.

4) తాను రైతుల నుంచి కమిషన్ ఏజెంట్‌గా సేకరించిన 76 బస్తాల మిరప పంటను గుంటూరుకు చెందిన రాంబాబుకు పంపించానని , రూ.7 లక్షలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని , రైతులకు డబ్బులు చెల్లించేందుకు రెండు ఎకరాల పొలం కూడా అమ్మాల్సి వచ్చిందని కల్లూరు మండలం , పెద్దకోట్టాల గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఫిర్యాదు చేశారు.

5) తాను నకిలీ పట్టా సృష్టించి భూమి విక్రయించానని ఇద్దరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజీ చేస్తామని ఇప్పటికే రూ.2 లక్షలు తీసుకుని , ఇంకా రూ.1 లక్ష ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని తాను కొలిమి పని చేసుకుని జీవిస్తున్నానని, వారి బెదిరింపుల వల్ల ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని పెద్దకడబూరు మండలంకు చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు.

6) నేను హైదరాబాద్ మున్సిపాలిటిలో పని చేస్తున్నాను. బజాజ్ కంపెనీలో సెల్‌ఫోన్ కొనుగోలు చేయడానికి వెళ్లిన సమయంలో పరిచయమైన కొందరు వ్యక్తులు కలిసి లక్ష కు ఎక్కువ వడ్డీ ఇస్తామని మొదటగా ఆశ చూపించారు. పొలాలపై రుణాలు ఇప్పిస్తామని , హైదరాబాద్ పటాన్ చెరువు, జూబ్లీహిల్స్ లలో ఇళ్లు అమ్ముతామని అనంతపురం కు చెందిన ఉపేంద్రతో పాటు మరికొందరు కలిసి తన తరఫున మరికొందరి నుంచి కూడా దశలవారీగా రూ. 5 కోట్ల వరకు డబ్బులు సేకరించి మోసానికి పాల్పడ్డారని తుగ్గలి మండలం , రాంపల్లి గ్రామానికి చెందిన లాలప్ప ఫిర్యాదు చేశారు.

7) తన కుమారుడికి కర్నూలు రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి రూ.80 వేలు తీసుకుని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలశీ, దిన్నె దేవరపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి ఫిర్యాదు చేశారు.

8) వసంత్ కుమార్ తనతో స్నేహపూర్వకంగా వ్యవహరించి, తన ఫ్లాట్ బాండ్ పత్రాలు తీసుకుని, వాటి ఆధారంగా శ్రీరామ్ చిట్స్‌లో రూ.5 లక్షల రుణం తీసుకుని లోన్ డబ్బులు కట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నా ప్లాట్ పత్రాలు తిరిగి ఇప్పించాలని ఎమ్మిగనూరు మండలం, కోటేకల్లు గ్రామానికి చెందిన ఈరన్న ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , రామయ్య నాయుడు , రామాంజులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాం

### లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలి

### పరిశ్రమలు ,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త

### ఈ రోజు 576 టిడ్కో గృహాల ను లబ్ధిదారులకు అప్పగిస్తున్నాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాం , అప్పగింత జరిగిన టిడ్కో గృహాలలో లబ్ధిదారులు వెంటనే చేరుకోవాలి అని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త లబ్ధిదారులను కోరారు. సోమవారం కర్నూలు నగరం సమీపంలో జగన్నాథ గట్టు ప్రాంతం టిడ్కో గృహాల సముదాయంలో 576 గృహాలు లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమము లో పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త పాల్గొని ప్రసంగిస్తూ... పేదవారికి సొంత ఇంటిని కలిగి ఉండడం ఒక కల అని దానిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తూ ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం పదివేల గృహ సముదాయానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మధ్యలో వచ్చిన ప్రభుత్వం పనులు పూర్తి చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం రావడం వలన పనులు ఊపందుకొని 2500 గృహాలు పూర్తి చేసి అప్పగించడం జరిగిందని. ఈరోజు 576 గృహాలు అప్పగించడం జరుగుతూ ఉందని ఇందులో కర్నూలు అసెంబ్లీ క్రిందకు వచ్చే 350 గృహాలు కూడా ఉన్నవని తెలిపారు. ఈ గృహ సముదాయానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చాలావరకు పూర్తి అయినవని లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు వెంటనే చేస్తామని , నీటి సమస్య ఉండదని ఈ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని తెలిపారు. ఇక్కడ పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు కర్నూలు ఎస్పీతో మాట్లాడడం జరిగిందని లబ్ధిదారులు చేరుకున్న వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సముదాయం పక్కనే ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల సముదాయం వస్తుందని అందులో మీకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ కాలేజీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సముదాయానికి చెందిన రోడ్డు మ్యాప్స్ లాంటి బోర్డు వివరాలు , చీకటి లేకుండా అన్ని ప్రదేశాలలో లైట్లు ఏర్పాటు చేయాలని , చట్టబద్ధంగా కాలనీకి , గృహాలకు ఉండవలసిన అన్ని సౌకర్యాలు కాంట్రాక్టర్ చే వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కంచి రాజేశ్వరి , పరమేశ్వరమ్మ , వరలక్ష్మి , కోదండ రాముడు , సావిత్రి , బొబ్బిలి రాజ్యం , కే భాగ్యమ్మ , వేదాంతం చక్రధర్ మొదలగు లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా ఇంటి తాళం , స్వాధీన పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ / కర్నూల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పదివేల ఇళ్లలో 2,500 గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, ఈరోజు మరో 576 గృహాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి తెలిపారు. గృహాలను స్వీకరించిన లబ్ధిదారులు వెంటనే వాటిలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ గృహ సముదాయం భవిష్యత్తులో 40 వేల నుంచి 50 వేల మంది నివసించే పెద్ద టౌన్‌గా అభివృద్ధి చెందే అవకాశముందని పేర్కొన్నారు. ఇప్పటికే అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టామని, తాగునీటి సరఫరాలో కొంత సమస్య ఉన్నప్పటికీ దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం పెన్షన్ల పంపిణీని స్థానికంగానే నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఫెయిర్ ప్రైస్ షాప్ (ఎఫ్‌పీ షాప్), అంగన్‌వాడీ కేంద్రం, బస్సు రవాణా వంటి అవసరమైన సేవలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గృహ రుణాలకు సంబంధించి బ్యాంకులు ఒత్తిడి చేస్తున్న విషయాన్ని కొందరు లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్న కలెక్టర్, లబ్ధిదారులు చెల్లించాల్సిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే రూ.14 కోట్ల వరకు భరించిందని తెలిపారు. లబ్ధిదారులు ఇంట్లో నివాసం ప్రారంభించిన తర్వాత క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించాలని సూచించారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాల విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న గృహాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరచుకుని ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కర్నూలులో వేలాది పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం వెనుక రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవే ప్రధాన కారణమని చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. గృహాల నిర్మాణ పురోగతిపై అధికారులు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేలా మంత్రి చర్యలు తీసుకోవడం వల్లే పెద్ద ఎత్తున లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడం సాధ్యమైందన్నారు. మంత్రి టి.జి. భరత్ కర్నూలు అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పట్టుదలతో పనిచేస్తున్నారని, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. గతంలో టీ.జి. వెంకటేష్ మంత్రిగా ఉన్న సమయంలో కర్నూలు నగరం మరియు పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేస్తూ, అదే అభివృద్ధి దృక్పథంతో ప్రస్తుతం మంత్రి టి.జి. భరత్ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతంలో భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, దాదాపు రూ.50 వేల కోట్ల పెట్టుబడులతో కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కర్నూలు జిల్లా అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 576 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేయడం సంతోషకర విషయమని, గృహాలు పొందిన ప్రతి కుటుంబం వెంటనే అక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది మున్సిపాలిటీ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయని, ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరింత ఫలవంతం అవుతాయని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ లబ్ధిదారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , టిడ్కో ఎస్.ఇ. శేష సాయి , ఈ.ఈ. పెంచలయ్య , డి.ఈ. మనోహర్ , బొందిళ్ళ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ సింగ్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శేషగిరి , బిజెపి ప్రతినిధి గీతామాధురి , తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్ , సోమిశెట్టి నవీన్ మరియులబ్ధిదారులు పాల్గొన్నారు.



# సాంకేతికత వినియోగం పెంచాలి.

## ఈ-సమన్లు, ఈ-ప్రాసిక్యూషన్, యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన.

## జూలై 11 న లోక్ అదాలత్.... రాజీ పరిష్కార కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి... సమన్వయంతో పనిచేయాలి.

## కోర్టు కానిస్టేబుళ్లు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన...

## అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా .




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కోర్టు కానిస్టేబుళ్లు మరియు పోలీసు అధికారులతో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ...న్యాయ ప్రక్రియలను వేగవంతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి ఆధునిక సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టులకు సంబంధించిన ఈ-సమన్లుజారీ, వాటి సకాలంలో అమలు, డిజిటల్ విధానంలో నివేదికల వంటి అంశాలపై పోలీసులకు సూచనలు చేశారు. అలాగే ఈ-ప్రాసిక్యూషన్ వ్యవస్థ ద్వారా కేసుల వివరాలు, చార్జ్‌షీట్లు, కోర్టు విచారణల సమాచారాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సహాయంతో ఆన్‌లైన్‌లో సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. కోర్టు కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్ అంశాలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. యాప్ ప్రతి అధికారి తమ మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, దాని ద్వారా అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో డిజిటల్ సేవల వినియోగం పెరగడం వల్ల విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. జూలై 11 న రానున్న లోక్ అదాలత్ నిర్వహణలో పెండింగ్ కేసులలో రాజీ పరిష్కారం అయ్యే కేసులను గుర్తించి సంబంధిత పక్షాలకు సహకారం అందించాలని సూచించారు. పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, కోర్టుమానిటరింగ్ సీఐ శ్రీ రామయ్య నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్థి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికారిక సంస్థ సమావేశ భవనంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ఆహారం సురక్షితంగా ఉండటం ప్రతి మనిషి ఆరోగ్యానికి అత్యంత అవసరం అని,కలుషిత ఆహారం అనేక రకాల వ్యాధులకు కారణమవుతుందనిఆహార తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయంలో పరిశుభ్రత పాటించాలని,ప్రతి వ్యక్తి ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరామకృష్ణ రావు మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ గడువు ముగిసిన ఆహార పదార్థాలను ఉపయోగించరాదనిపండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి వినియోగించాలని,తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార వ్యర్థాలను తగ్గించడం కూడా ఆహార భద్రతలో భాగమేనని,ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రత ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ఆహార భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆహార నాణ్యతను నిర్ధారించడం ప్రతి వ్యాపారి బాధ్యత అన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవధికారిక సంస్థ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీలు సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాయలసీమ, నెల్లూరు జిల్లాలతో

# తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు

### పశ్చిమ ప్రాంతాల్లో సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను గుర్తించండి

### ఎక్సైజ్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాయలసీమ, నెల్లూరు జిల్లాలతో రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి ఎకనామిక్ రీజియన్ ను ఏర్పాటు చేసిందని ఎక్సైజ్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు తిరుపతి ఎకనామిక్ రీజియన్ శాఖల సీఈవో ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు లో భాగంగా కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి, దార్శనికత పై సంబంధిత అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. 9 జిల్లాలతో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య,కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలతో రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి ఎకనామిక్ రీజియన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి ప్రాంతం యొక్క ప్రత్యేక బలాలు, సహజ వనరులు, పరిశ్రమలకు అనుకూల పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, అలాగే అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిగణనలోకి తీసుకుని తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. ప్రతి ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి దోహదపడే ప్రధాన రంగాలు, అభివృద్ధి చోదకాలుగా నిలిచే అంశాలను గుర్తించి వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా గుర్తించిన అభివృద్ధి చోదకాలను పరస్పరం అనుసంధానించేందుకు సమర్థవంతమైన లాజిస్టిక్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనితో పాటు పట్టణాభివృద్ధి, రవాణా సౌకర్యాలు, మానవ వనరుల సామర్థ్యాలను సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల ప్రత్యేకతలను ఆధారంగా చేసుకుని దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించి, రాష్ట్రవ్యాప్తంగా సమతుల ఆర్థిక వృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ కు సూచించారు. పారిశ్రామిక ప్రాంతానికి అనుబంధంగా భవిష్యత్ లో పట్టణాభివృద్ధి కోసం తగిన భూమిని ముందుగానే గుర్తించి రిజర్వ్ చేయాలని సూచించారు. పారిశ్రామిక అవసరాలకే కాకుండా, నివాస, వాణిజ్య,మౌలిక సదుపాయాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమగ్ర అర్బన్ డెవలప్‌మెంట్ ప్రణాళికను రూపొందించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్ కు సూచించారు..ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు,. సోలార్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేసే విధంగా భూములను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..



పరిశ్రమల ఏర్పాటు కు నీరు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు ఖచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా కార్యాచరణ ఉండాలని సూచించారు. ఓర్వకల్లు నోడ్ లో పరిశ్రమల స్థాపన, డ్రోన్ సిటీ ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎం ఎస్ ఎం ఈ లు,నీటి పారుదల ప్రాజెక్ట్ లు, పరిశ్రమల ఏర్పాటుకు నీటి సరఫరా తదితర అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులతో చర్చించారు.జిల్లాలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు,నీటి వసతి, ఉపాధి, అభివృద్ధి అవకాశాలు, పనుల పురోగతి తదితర అంశాల గురించి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్, ఏపిఐఐసి అధికారి సందీప్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, సిపిఓ భారతి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్, డిడి మైన్స్ నాగిని, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** కర్నూలు జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగుతున్నదని జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి తెలిపారు.సోమవారం కర్నూలు మండలంలోని మానా గ్రోమోర్ సెంటర్, శివ రామకృష్ణ ఫెర్టిలైజర్స్ మరియు కల్లూరు మండలంలోని లక్ష్మీపురం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆమె ఎరువుల నిల్వలు, విక్రయాల నమోదు, రైతుల బుకింగ్ ప్రక్రియ మరియు యాప్ అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ ఆధారిత ఎరువుల బుకింగ్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సహకార సంఘాల సిబ్బంది మరియు లైసెన్స్ పొందిన రిటైల్ డీలర్లు రైతుల భూ వివరాలను ధృవీకరించి పోర్టల్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.రైతులు తమ ఆధార్ నంబర్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకుని, తమకు అవసరమైన ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. అలాగే రైతులు తమకు అనుకూలమైన, ఇష్టమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసుకొని అక్కడ నుంచే ఎరువులు పొందవచ్చని వివరించారు.అన్ని రిటైల్ ఎరువుల డీలర్లు మరియు విక్రయ కేంద్రాలు తప్పనిసరిగా యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతుల ఆధార్ ధృవీకరణ అనంతరం ఆధారంగా మాత్రమే విక్రయాలు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్యువల్ విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రిటైల్ డీలర్లు, సిబ్బంది మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేయపనిచేయాలని సూచించారు.సందర్శన సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదు పత్రాలు, పోర్టల్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా, డీఏపీ మరియు ఇతర రసాయన ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎరువుల కొరత లేదని, అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రతినిధులు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎస్. సాధిక్ హుస్సేన్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.

### -కార్మిక వర్గానికి కామ్రేడ్ సాదిక్ చేసిన సేవలు చిరస్మరణీయం.

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ గౌస్ దేశాయ్.

**బేతంచెర్ల జూన్ 8 ( నంది పత్రిక ).** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులలో ఒకరు సిఐటియు గౌరవాధ్యక్షులు కామ్రేడ్ ఎస్.సాధిక్ హుసేన్,కార్మిక వర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఎం పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎస్ గౌస్ దేశాయ్,సిపిఎంపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పీఎస్. రాధాకృష్ణలు అన్నారు. బేతంచర్ల మండలంలో ఎర్రజెండా రెపరెపలాడడానికి, సిఐటియు కార్మిక వర్గ పునాదికి బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు కామ్రేడ్ సాధిక్ హుస్సేన్ (72) సోమవారం తెల్లవారుజామున దాదాపు మూడు గంటల సమయంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ,సిఐటియు రాష్ట్ర ,జిల్లాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆయన పార్టీ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కె.ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శులు ఎస్ గౌస్ దేశాయ్, టి రమేష్ కుమార్, పిఎస్ రాధాకృష్ణ, వై. ఎల్లయ్య,వి.లంక సుబ్బరాయుడు మాట్లాడుతూ,బేతంచెర్ల లోని లారీ కార్మికులు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను చూసి 1979 లో లారీ వర్కర్స్ యూనియన్ ను, కర్నూలు మాజీ ఎంఎల్ఎ, కార్మిక వర్గ అగ్రనేత ఎంఎ. గఫుర్,ఉమ్మడి కర్నూలు జిల్లా సీఐటీయూ కార్మిక సంఘాల ముఖ్య నాయకుడు, దివంగత సిపిఎం నేత కామ్రేడ్ టి.షడ్రక్ అకుంఠిత దీక్ష, పట్టుదల, సహాయ సహకారములతో లారీ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) ను స్థాపించడం జరిగిందన్నారు.కార్మికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను,సిపిఎం, సీఐటీయూ నాయకులు కామ్రేడ్ పి. సూర్య నారాయణ, కామ్రేడ్ పి. వెంకటయ్యలను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పనిచేసిన నాయకుడు ఎస్.సాధిక్ హుస్సేన్. సిఐటియు కార్మిక సంఘాల విస్తరణ కోసం,అనేక నిర్భంధాలు, పోరాటాలు సాధిక్ నిర్వహించారు.కార్మిక వర్గ విస్తరణను చూసి సహించలేని భూస్వాములు, ఎర్రజెండా బేతంచర్లలో ఎగురవేయడానికి వీలులేదని,అనేక నిర్బంధాలు పెట్టినా లెక్కచేయకుండా, కార్మిక వర్గాన్ని ఏకం చేసి,1981లో లారీ వక్కర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంలో,భూస్వాములు అందరూ ఏకమై,లారీ వర్కర్స్ కార్యాలయంపై దాడి చేసి,ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. అయినా లెక్క చేయకుండా భూస్వాములతో ఎదురొడ్డి నిలబడిన గొప్ప కార్మిక నాయకుడు సాదిక్ హుస్సేన్ అని వారు కొనియాడారు. ఆ తరుణంలో భూస్వాములు ఏకమై,బేతంచర్ల లో కార్మిక సంఘాలు పెట్టు కోవాలంటే,మీ కార్మిక వర్గంలో 18 మంది బేతంచెర్ల లో గాని,బేతంచెర్ల చుట్టుపక్కల గ్రామాలలో గాని, కనబడకుండా పోవాలని హుకుం జారీ చేయగా, మాకు కార్మిక శ్రేయస్సే ముఖ్యం. కార్మిక క్షేమమే మాకు అతి ప్రధానమని, అందుకు మా కుటుంబాలను సైతం త్యాగం చేయడానికి మేము సిద్ధము అని, ఎస్ సాదిక్ హుస్సేన్ వి.లంక సుబ్బరాయుడు వై.ఎల్లయ్య, బళ్లారి రాముడు తదితరులు దాదాపు 18 మంది కార్మిక నాయకులు బేతంచెర్లలో భార్య పిల్లల ను కుటుంబాలను వదిలి, కర్నూలు, నంద్యాల,నందికొట్కూరు ఆత్మకూరు,తదితర ప్రాంతాలలో అజ్ఞాతవాసం చేయడం జరిగింది అని గుర్తుచేసుకొని వారు కన్నీరు మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కేవలం 18 మందితో మొదలైన కార్మిక సంఘం ఈనాడు బేతంచెర్ల మండలంలో దాదాపు 28 సీఐటీయూ కార్మిక సంఘాలను నిర్మించి, సిపిఎం పార్టీవిస్త రించడానికి ఎస్ సాధిక్ హుస్సేన్ ఆయన బృందం అయినటువంటి మేము అందరము చేసిన కృషి ఫలితంగా, బేతంచెర్ల మండలంలో ఎర్రజెండా రెపరెపలాడానికి కృషి చేయడం జరిగిందని,అందులో మేం కూడా భాగస్వాముల అయినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడైన మృతుడు ఎస్. సాధిక్ హుస్సేన్ ఆశయ సాధనకు ఎర్రజెండా పట్టిన ప్రతి నాయకుడు, కార్యకర్త కార్మిక హక్కులను సాధించు కొనుటకు,పిడికిలి బిగించి, కార్మిక సంక్షేమం కొరకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి రామాంజనేయులు,సీఐటీయూ సీనియర్ నాయకులు వైబి. వెంకటేశ్వర్లు,మధు శేఖర్,ఎస్.ఖాజా బాష ఎస్. జాకీర్ హుస్సేన్, సిఐటియు జి.వేణుగోపాల్, డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శివ రాముడు డోన్ నాగమద్దయ్య,టి. శ్రీనివాసులు,భాస్కర్, సంజీవనాయుడు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎ.మద్దిలేటి స్వామి, మద్దయ్య, పుల్లయ్య, మాలిక్ భాష, రామచంద్రుడు, మసాల రాముడు, జలంధర్, టింగు, నాగరాజు, ధనుంజయుడు వెంకటేశ్వర్లు, పెద్దయ్య, రాజు, మధు, ఎస్ కే భాష, శేషు, రషీద్, సుబ్బరాయుడు, షేక్షావలి, శ్రీనివాసులు, లోకేష్, సిఐటియు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలి ఈవో శ్రీనివాస్ రెడ్డి



**మహానంది జూన్ 08 (నంది పత్రిక):-** యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకుంటే ఆరోగ్యమే మహాభాగ్యమవుతుందని ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది పుణ్యక్షేత్రంలోని పోచా బ్రహ్మానంద రెడ్డి విశ్రాంతి భవనంలో యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులను ఈవో ప్రారంభించారు.ఈవో మాట్లాడుతూ.. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మానసిక ప్రశాంతతకు, ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడే ఒక జీవన విధానమన్నారు.ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోతున్న తరుణంలో, యోగా వాటిని అధిగమించడానికి ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు.యోగాను క్రమం తప్పకుండా ఆచరిస్తే భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చు అన్నారు. నేటి నుంచి జూన్ 21వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి

### అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వికలాంగులు, వృద్ధులతో స్వయంగా మాట్లాడి వారి నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రీవెన్స్ స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే, అదే రోజు అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు హెచ్ఓడి లు అర్జిదారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యను పరిష్కరించకపోతే దానికి గల కారణాలను వివరించాలన్నారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లేకుండా ఆడిట్ చేయాలన్నారు. ఫీడ్‌బ్యాక్‌లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారం మరింత నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు రీ ఓపెన్ కాకూడదన్నారు.. అదే విధంగా ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా, సహానుభూతితో వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు కార్డులు జారీ చేయండి

### తహశీల్దార్ రమాదేవి

**మహానంది, జూన్ 08 (నంది పత్రిక):-** కౌలు రైతులకు వెంటనే కౌలు కార్డులు జారీ చేయాలని మహానంది తహశీల్దార్ 0/పి.రమాదేవి వీఆర్వోలకు సూచించారు. సోమవారం మహానంది తహశీసిల్దార్ కార్యాలయంలో అన్ని గ్రామాల వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..కౌలు కార్డు కొరకు భూ యజమాని ఆధార్ కార్డు, భూ యజమాని పాసుబుక్, కౌలు రైతు ఫోటో, ఆధార్ కార్డుల జిరాక్సులు తీసుకొని కార్డులు ఇప్పించాలన్నారు. రైతుకు పంటపైన మాత్రమే హక్కు ఉంటుందని, భూమిపైన ఎటువంటి హక్కు ఉండదన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..కౌలు కార్డు ఉంటే వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే అన్ని రకాల ప్రయోజనాలు అందుతాయి అన్నారు.కౌలు రైతు కార్డు ఉంటేనే ఈ ఖరీఫ్ సీజన్లో కౌలు రైతుకు యూరియా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఏపీఏ ఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు మాత్రమే ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, కౌలు రైతులకు ఎరువులు కావాలంటే తప్పనిసరిగా కార్డు ఉండాలన్నారు. కౌలుకు సాగు చేసుకునే రైతులు కౌలు కార్డుల కొరకు సంబంధిత ధ్రువపత్రాలతో గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులును సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ధృడత్వం





## జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనండి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ధృడత్వం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓర్వకల్లు మండలంలోని రాక్ గార్డెన్ లో పర్యాటక యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా యోగాను అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు మండల స్థాయి ట్రైనర్లుగా గ్రామ స్థాయి ట్రైనర్లను తయారు చేసి వారి ద్వారా ప్రజలకు యోగా సాధనపై అవగాహన కల్పిస్తారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలందరూ యోగాంధ్రలో నమోదు చేసుకుని జూన్ 21న నిర్వహించే మెగా యోగా కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో పర్యాటక ప్రదేశాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రాక్ గార్డెన్‌లో సుమారు 500 మంది పాల్గొనగా, జిల్లాలో ఎంపిక చేసిన 6 ప్రధాన దేవాలయాల్లో కూడా యోగా ప్రదర్శనలు, సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రతిభావంతులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజేతలు సర్టిఫికెట్లు, బహుమతులు అందుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత జీవనశైలి, ఉద్యోగ బాధ్యతలు, లక్ష్యాల ఒత్తిడి కారణంగా ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, మానసిక ఒత్తిడి ఉన్నంత మాత్రాన మనోధైర్యాన్ని కోల్పోకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ధృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం, ప్రాణాయామాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోజుకు కనీసం 10 నిమిషాల పాటు ప్రాణాయామం చేసినా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. కేవలం కష్టపడి పనిచేయడం మాత్రమే కాకుండా స్మార్ట్ వర్క్ చేయడం కూడా అవసరమని కలెక్టర్ తెలిపారు. జీవితంలో ఎన్నో బాధ్యతలు, లక్ష్యాలు, పనులు ఉంటాయని, వాటిని ప్రాధాన్యతల ఆధారంగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకుంటే ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈరోజు చేయాల్సిన పనిని రేపటికి వాయిదా వేయకుండా సమయానికి పూర్తి చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. పనులను వాయిదా వేయడం వల్ల ఒత్తిడి పెరిగి, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా పనిచేయడం, పనులకు ప్రాధాన్యత కేటాయించడం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం వంటి అంశాలు మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు ఆనందం, ప్రశాంతతను కలిగించే అంశాలను గుర్తించి జీవితంలో పాటించాలన్నారు.ముందుగా డాక్టర్ అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అడ్వాన్స్ యోగ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, టూరిజం రీజినల్ డైరెక్టర్ ఓబులమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణా రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, టూరిజం అధికారి లక్ష్మీ నారాయణ, యోగంధ్ర ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా. అమర్నాథ్, ఆయుష్ మెడికల్ అధికారి చంద్రిక, సీనియర్ వైద్యులు డా. కే. వి.ఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, జిల్లా యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు విచక్షణారహితంగా వాడొద్దు



**మహానంది, జూన్ 08 (నంది పత్రిక):–** ఎరువులు, పురుగుమందులను విచక్షణారహితంగా వాడొద్దని అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గీతా శిరీష, డాక్టర్ మాధవి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలంలోని గాజులపల్లె, బసాపురం గ్రామాల్లో మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి ఆధ్వర్యంలో 'కేత్ బచావో అభియాన్'పై రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు తమ పంట పొలాల్లో వరి గడ్డి, ఇతర వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడం వల్ల భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయన్నారు.వ్యవసాయ వ్యర్థాలను భూమిలో కలియదున్నడం ద్వారా అవి సేంద్రియ ఎరువులుగా మారి భూసారాన్ని పెంచుతాయని తెలిపారు.రసాయనిక ఎరువులను భూసార పరీక్షల ఆధారంగా, తక్కువ మోతాదుల్లో మాత్రమే వాడాలన్నారు. విచక్షణారహితంగా ఎరువులు వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించడం కష్టమవుతుందని తెలిపారు.రైతులకు మట్టి నమూనాలు సేకరించే సరైన విధానాన్ని వివరించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వి. వెంకటేశ్వర్లు, రైతు సేవ కేంద్రం అధికారిని విశ్వద, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా ఎరువుల పంపిణీ

### - ఏ వో అమ్మిరున్నిసా బేగం



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఏపీఎఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా,డి. ఏ. పి. ఎరువుల విక్రయలు జరపాలని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు సోమవారం మండలకేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ నీ తనిఖీ చేసి,యాప్ పనితీరు, విక్రయలు చేసే విధానం గురించి డీలర్ కి మరియు రైతులకి తెలిపారన్నారు అనంతరం మాట్లాడుతూ రైతులు మొదటిగా రైతు కేంద్రం సిబ్బంది వద్ద తమ భూమి వివరాలను సరిగా ఉన్నాయో లేవో అని చూసుకొని, ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారో వివరాలను ముందుగానే సిబ్బందికి తెలపాలన్నారు రైతుల వివరాలు ధృవీకరించి జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శన ఉంచుతామన్నాడు రైతులు ఎరువులను రైతు సేవా కేంద్రాలలో , ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేయాలన్న కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది జాబితాలో తమ పేరు ఉంటేనే ఎరువులు లభించే అవకాశం ఉంటుందని, రైతులందరూ స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని వ్యవసాయ సహాయకులను వెంటనే సంప్రదించాలని సూచించారు. రైతు సేవా కేంద్రంలో ధృవీకరణ అనంతరం రైతులు రైతు సేవా కేంద్రంలో లేదా సొసైటీలో లేదా రైతులకు నచ్చిన ప్రైవేటు దుకాణాలలో ఎరువులను కొనుగోలు చేయవచ్చున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ, గ్రోమోర్ సెంటర్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి



**మహానంది జూన్ 08 (నంది పత్రిక):–** మహానంది మండలం బుక్కాపురంలో ఉన్న ఎస్సీలకు శ్మశానం లేక అవస్థలు పడుతున్నట్లు వాపోతున్నారు. సోమవారం గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రెండు వర్గాల వారు తహశీల్దార్ రమాదేవిని కలిసి వినతి పత్రం అందించారు. రోడ్డు పక్కన ఉన్న సర్వే నంబర్ 26/1లో స్మశానం ఏర్పాటు చేసుకునేందుకు అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల వారికి ఉన్నాయని, తమ వర్గం వారికి మాత్రమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, టీడీపీ నాయకుడు మారెడ్డి జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాగ్ లిఫ్టింగ్ ముద్దాయిల అరెస్ట్..

### దొంగతనానికి పాల్పడ్డ హర్యానా కి చెందిన 4 దొంగల అరెస్ట్...



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ఈ సంవత్సరం మే నెల 14వ తారీఖున కర్నూల్ కి చెందిన తల్లి కూతుర్లైనా సావిత్రమ్మ, శ్రీలత వార్లు హైదరాబాద్ వెళ్ళడానికి కర్నూల్ ఆర్టీసీ బస్సు స్టాండ్ నందు హైదరాబాద్ బస్సు కోసం వేచి ఉండగా గుర్తుతెలియని నలుగురు మగవాళ్ళు సదరు మహిళలకు సహాయం చేస్తున్నట్టుగా నటిస్తూ వారి బ్యాగేజ్ ని, లగేజ్ ని తీసుకొని బస్సులో పెడుతున్నట్టుగా నటిస్తూ జిప్ సూటకేస్ ఓపెన్ చేసి అందులో ఉన్నటువంటి సుమారు 6 1/2 తులాల బంగారు ఆభరణాలు 12 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిపోయినట్టుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అందుబాటులో ఉన్నటువంటి సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలించి అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను గుర్తించి వారి గురించి విచారించగా సదరు నలుగురు మగ వ్యక్తులు హర్యానా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించడం జరిగింది. సదరు దొంగతనం చేసిన వ్యక్తులు 1. సందీప్, భవానికేడ్ పోస్ట్, భీవాని జిల్లా, హర్యానా రాష్ట్రం.

2. సునీల్ కుమార్, వౌరంగ్ నగర్, భీవాని జిల్లా, హర్యానా రాష్ట్రం,

3. రాజేష్, రోహోనాట్, భీవాని జిల్లా, హర్యానా రాష్ట్రం

4. ప్రవీణ్, రోహోనాట్, భీవాని జిల్లా, హర్యానా రాష్ట్రం ఇందులో వీరికి లీడర్ గా ఉన్నటువంటి సందీప్ పైన 30 కి పైగా ఆదిలాబాద్, విజయవాడ, మహబూబ్ నగర్, వైజాగ్, శ్రీకాకుళం తదితర ప్రాంతాలలో కేసులు నమోదయ్యి ఉండగా, మిగతా వారి పై 3 వరకు కేసులు ఉన్నాయి.. వీరిని ఈరోజున యుకాన్ ప్లాజా వద్ద ఉదయం అరెస్ట్ చేసి దొంగలించిన సొత్తును రికవరీ చేసుకొని వారిని రిమాండ్ కి తరలించడమైనది..

# గ్రామ సచివాలయాలకు పేర్లు మార్చండి



**మహానంది, జూన్ 08 (నంది పత్రిక):–** మహానంది మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సచివాలయ కార్యాలయాల పేర్లను "స్వర్ణ గ్రామాలుగా" మార్పు చేయాలని మహానంది మండల జనసేన నాయకులు కోరారు. సోమవారం మహానందిలో డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ కుమార్,భార్గవి లతకు వినతి పత్రం అందజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం సచివాలయాల పేరును మార్పు చేయాలంటూ అధికారికంగా జీవో విడుదల చేసిన మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పేరు మార్పు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి గ్రామ సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామ సచివాలయాలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకర్ల శివ, వరప్రసాద్, ప్రసాదు, మహేష్ ,చందు చింతకుంట్ల ప్రసాదు పాల్గొన్నారు.

# స్కూల్ ఆయాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి .(ఏ ఐ టి యు సి)



**కర్నూలు నంది పత్రిక బ్యూరో ....** కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్కూల్ ఆయాలకు పెండింగ్లో ఉన్నటువంటి ఏప్రిల్ , మే నెలల జీతాలు చెల్లించాలని నేడు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్,,ఏ. సిరిమేడం కి ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.మునెప్ప , ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి. టి. రామాంజనేయులు , నల్లన్న గారు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఎస్.మునెప్ప మాట్లాడుతూ గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాల వలన స్కూలు ఆయాలు వారి కుటుంబాలని పోషించుకోవడానికి, ఇతర ఖర్చులకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలని గౌరవ కర్నూలు జిల్లా కలెక్టర్ ని వారు కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి డీఈవో ని పిలిచి తక్కువ జీతాలతో పని చేస్తున్న కార్మికుల జీతాలను వెంటనే ఇచ్చేందుకు కృషి చేయాలని కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# లింగ నిర్ధారణ పరీక్ష చట్ట రీత్యా నేరం

### - వైద్యాధికారి దీపా నాగవేణి



**కొత్తపల్లి – నంది పత్రిక :** లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట రీత్యా నేరమని వైద్యాధికారి దీపా నాగవేణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ వైద్యశాల నుంచి ర్యాలీ ఏర్పాటు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమన్నారు. ప్రస్తుత సమాజంలో చాలామంది గర్భంలోనే ఆడపిల్లలను తెలుసుకొని భ్రూణహత్యలను చేస్తున్నారన్నారు. అలా చేయడం వల్ల మహిళలకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు ఏలాంటి పరిస్థితుల్లోనైనా జరగకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా ఆడపిల్లలను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మరియమ్మ రవణమ్మ విజయమ్మ ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ గ్రీవెన్సులను బియాండ్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించండి

**ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన 313 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూన్ 08(నంది పత్రిక):–** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించి దరఖాస్తులను నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధి లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, శాఖల మధ్య సమన్వయంతో లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 19 వరకు ప్రభుత్వం ప్రత్యేక థీమ్‌లతో నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 13న జిల్లాలో "బంగారు కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్య ప్రణాళికాధికారి (సీపీఓ)ను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొంటూ, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అలాగే జూన్ 10 నుంచి 20 వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఔట్‌రీచ్ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన 'తల్లికి వందనం'కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గడువు దాటిన (బియాండ్ ఎస్ఎల్ఏ) ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగింపులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్సులను తక్షణమే పరిష్కరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను క్లియర్ చేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులను వెంటనే పరిష్కరించని అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రీ–ఓపెన్ కేసులను వచ్చే సోమవారం నాటికి పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో విఫలమయ్యే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వివిధ అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయ లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు సున్నితంగా స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అక్షరాంధ్ర, యోగాంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ డేటా అప్‌డేట్, స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు తదితర కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.



**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులు**

1) మిడ్తూరు మండలం, తలముడిపి గ్రామానికి చెందిన బి. చిన్నస్వామి తనకు సర్వే నెం.273లో 2.75 ఎకరాల భూమి ఉందని పేర్కొంటూ, ఆ భూమికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2) రుద్రవరం మండలం, ముత్తలూరు గ్రామానికి చెందిన సంగ రామసుబ్బయ్య తనకు చెందిన వ్యవసాయ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని, సంబంధిత రికార్డులను పరిశీలించి సవరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) సిరివెళ్ల మండలానికి చెందిన జి. నారాయణ తనకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనం అందలేదని పేర్కొంటూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

**- ఎస్ ఐ జయశేఖర్**



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోనీ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ జయశేఖర్ తెలిపారు వివరాల్లోకెళ్తే కల్లూరి చిన్న నాగన్న(66) అతను గత నెల 29.05.2026 తేదీన సాయంత్రం 4.00 గంటలప్పుడు తన భార్య మల్లమ్మకు చెప్పి, బైర్లూటి గ్రామా సమీపంలో ఉన్న అడవిలో మొత్కాకులు ( విస్తరాకులు ) కోసుకొని వస్తానని చెప్పి తన టీవీఎస్ ఎక్సెల్ , ఏపి 39 డిఆర్ 1682 వాహనంపై తన ఇంటి నుండి బయలుదేరి బైర్లూటి గ్రామానికి వెళ్ళినాడని,వెళ్లిన రోజు ఆ గ్రామంలోనే పండుకొని 30.05.2025 తేదీన మధ్యాహ్నం బైర్లూటి. గ్రామంలో భోజనం చేసి, మరల మోత్కాకుల కొరకు అడవిలోకి వెళ్ళినాడని ,వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదన్నారు చిన్న నాగన్న కొడుకు కల్లూరు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్సై జయ శేఖర్ అన్నారు

# అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి..**



**వై ఎస్ ఆర్ కడప,బ్యూరో చీఫ్ జూన్ 8నంది పత్రిక :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు.ఈ వేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారం లో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు.. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.బి.మఠం మండలం చెంచయ్య గారి పల్లెకు చెందిన జయరాం రెడ్డి.. మండలంలోని మల్లేపల్లి గ్రామ పరిధిలోని తన భూమిని ఆన్లైన్ రికార్డుల్లో ఎక్కించి పట్టాదారు పాసు పుస్తకాన్ని చేయించవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరారు. వల్లూరు మండలం ఏ.ఓబాయపల్లె గ్రామానికి చెందిన భూమిక.. అదే గ్రామ పొలంలో సర్వే నెంబర్ 63/1, 64 లలోని తన భూమిని ఇతరుల పేరుతో ఆన్ లైన్ లో ఎక్కించుకొని తమపై దౌర్జన్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ ద్వారా విన్నవించుకున్నారు.ప్రొద్దుటూరు మండలం ఖాదరబాద్ కు చెందిన శశికళ.. తన కూతురు వై. భవ్యకు డిజేబుల్ సర్టిఫికెట్ కొత్తది తీసుకునేందుకు.. అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ తెలియజేసారు. కడప మండలం అక్కాయ పల్లె కు చెందిన ఎం. దేవి తనకు ప్రభుత్వం నుంచి హౌసింగ్ పథకం ద్వారా ఇల్లు మంజూరు అయిందని, ఇంటి నిర్మాణం పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, డిఆర్డిఏ పిడి జి.రాజ్యలక్ష్మి, ఇన్చార్జి డిపిఓ వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం



**భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది**

**యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం**

**ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

**శ్రీశైలం/ నంద్యాల బ్యూరో, జూన్ 8(నంది పత్రిక):–** భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు.



ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు. యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ–విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డీఓ వెంకటశివ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన డా. దీవి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించి యోగా విశిష్టత, యోగ సాధన ద్వారా కలిగే ఆధ్యాత్మిక అనుభూతులను విశదీకరించారు. అనంతరం యోగా గురువులు, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు విశిష్ట అతిథులను శ్రీస్వామి–అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

# రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు త్రయాలు.

**వ్యవసాయ శాఖ ఏడిఏ బాలవర్ధిరాజు.**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఈరోజు ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు మరియు ఆదోని మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ ఆదోని మండలంలోని ఎరువుల దుకాణాలను సందర్శించి, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపీ ఎరువుల అమ్మకాలు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు ఎరువుల కొనుగోలు కోసం ఎరువుల దుకాణాలకు వచ్చినప్పుడు తమ ఆధార్ కార్డు మరియు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. రైతుల గుర్తింపు మరియు ఓటిపి ధృవీకరణ అనంతరం మాత్రమే ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ నిర్వహించబడుతుందని తెలిపారు.అదేవిధంగా, ఈరోజు నుండి రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్ కేఎస్) మరియు ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా యూరియా మరియు డిఏపీ ఎరువుల అమ్మకాలు పూర్తిగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే నిర్వహించబడతాయని, రైతులు ఈ విధానానికి సహకరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌కు సరిపడా యూరియా మరియు డిఏపీ ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. అవసరమైన మేరకు ఎరువుల సరఫరా నిరంతరం కొనసాగుతుందని, రైతులు అనవసరంగా ఎరువులను నిల్వ చేసుకోవద్దని సూచించారు.




# స్టేట్ రెండవ ర్యాంకు విద్యార్థికి జిల్లా విద్యాశాఖ అధికారి అభినందన.

**పదవతరగతిలో 598 మార్కులు సాధించిన జయప్రకాష్.**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 8 (నంది పత్రిక )** నంద్యాల పట్టడానికి చెందిన గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివి రాష్ట్రస్థాయిలో పదవ తరగతి లో 598 మార్కులతో రెండవ ర్యాంకు సాధించిన వంగూరి జయప్రకాష్ అనే విద్యార్థిని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల కు చెందిన విద్యార్థి పదో తరగతి పరీక్షలలో 598 మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్ గా నిలబడడం నంద్యాల జిల్లాకే గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థి ఇంటర్మీడియట్ లో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణ సాధించి, తను అనుకున్న లక్ష్యాన్ని పొందెంతవరకు కృషి చేయాలని తెలిపారు. ఉన్నత ఆశయాలను కలిగి ఉండి, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేసినప్పుడు విజయం మనకు దాసోహం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ హైదరాబాద్ వంగూరి యాకయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాదాయ



సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ఏ.పి.ఎస్.ఎ.పి.డి మరియు పిఈటి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీ బత్తుల రవికుమార్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఐజయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజశేఖర్, ఓబయ్య తదితరులు విద్యార్థిని అభినందించారు.

నంది పత్రిక

మంగళవారం 09 - 06 -2026

# 2027 నాటికి భూ రికార్డులు క్లీన్







## రికార్డుల పూర్తి ప్రక్షాళనకు 3 ఏళ్ల సమయం
## కరెన్సీ నోట్ల తరహాలో పాస్ పుస్తకాలకు భద్రతా ఫీచర్లు
## రాష్ట్రంలో రాజకీయం చేసే అర్హత గొడ్డలి పార్టీకి ఎక్కడిది..?
## గొడ్డలి పట్టే చేతులకు నాగలి పట్టే చేతులు ఎలా గుర్తుంటాయి...?
## మేం రాజముద్రతో పట్టాలిస్తున్నాం... వాళ్లు దొంగ పట్టాలు సృష్టిస్తున్నారు
## ప్రజలకు, నిరుద్యోగులకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలి
## సిద్ధాంతంలో మీ భూమి- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఆచంటబ్యూరో చీఫ్ , జూన్ 8: నంది పత్రిక** 2027 నాటికి రాష్ట్రంలో భూ రికార్డులను ప్రక్షాళన చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత పాలకులు పశ్చిమ గోదావరి జిల్లా లాంటి పచ్చని ప్రాంతంలోనూ భూ చిచ్చు పెట్టారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. గజం భూమిని కూడా సద్వినియోగం చేసుకునే రైతులనూ గత ప్రభుత్వం వదిలి పెట్టలేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో మీ భూమి- మీ హక్కు పేరిట రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దుర్మార్గమైన గత పాలకుల నిర్వాకంతో రికార్డులన్నీ గందరగోళంగా తయారయ్యాయని ప్రజలకు చెందిన భూముల విషయంలో సమస్యలు సృష్టించారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూ రికార్డులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేసి యాజమాన్య హక్కుల్ని రక్షించామని వివరించారు. క్యూ ఆర్ కోడ్ సహా కరెన్సీ నోట్ల తరహాలోనే అత్యంత పటిష్టమైన భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు చేసిన అవకతవకల కారణంగా భూమి రికార్డుల ప్రక్షాళనకు 3 ఏళ్ల సమయం పడుతుందని సీఎం అన్నారు. దేశంలోనే తొలిసారి బ్లాక్ చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతీ యూనిట్ కు శాశ్వతమైన బ్లాక్ చైన్ ఐడీలు ఇస్తున్నామని.. దీని ద్వారా రికార్డులను ట్యాంపరింగ్ చేసేందుకు అవకాశం ఉండదని తెలిపారు. ప్రజల ఆస్తి పత్రాలపై ఫోటోలు ముద్రించుకున్నారని.. పొలం సరిహద్దు రాళ్లపై బొమ్మల కోసం రూ.800 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ప్రస్తుతం భూముల రీసర్వే ప్రక్రియలో రైతులను కూడా భాగస్వాములను చేస్తున్నామని... ఈకేవైసీ చేశాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 6688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి భూమి రికార్డులను అప్డేట్ చేశామని అన్నారు. 26.46 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. వచ్చే 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 67.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. 2027 నాటికి రాష్ట్రంలో ప్రతీ రైతు వద్దా తప్పుల్లేని పాస్ పుస్తకం ఉంటుందని అన్నారు.

**రెవెన్యూ శాఖలో సమూల మార్పులు** రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని... రీ-సర్వే 2.0 కింద ఇప్పటికే 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశామని సీఎం వివరించారు. విక్రయం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ తెచ్చామని తెలిపారు. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేశామని... రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100తో బదిలీ చేస్తున్నామని స్పష్టం చేశారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఇనాం, సీలింగ్ వంటి పాత రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియ చేపట్టామని అన్నారు. 80 శాతం ఈ-కేవైసీ పూర్తయిన తర్వాతే గ్రామాలను వెబ్ ల్యాండ్ 2.0లోకి తీసుకుంటున్నామని అన్నారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని 1.37 లక్షల ఎకాల విలేజ్ సర్వీసు ఇనామ్ భూములను 22 ఏ నుంచి తప్పించామని తెలిపారు. తిరుపతి జిల్లాలో దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామ భూములను పరిష్కరించి వారికి అప్పగించామన్నారు. అక్వా రైతులకు అండగా నిలబడ్డామని సీఎం స్పష్టం చేశారు. గోదావరి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో పాటు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరిచారు. ఆక్వా జోన్ పరిధిలోని చెరువులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. అక్వా ఫీఢ్ రేట్లు పెరగడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని రాయితీలు ఇవ్వాలని సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించాలని కేంద్రాన్ని కోరామన్నారు. పశ్చిమ గోదావరి లాంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై దృష్టి పెట్టామని సీఎం వివరించారు. ఆక్వా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలు కాలుష్య సమస్యగా మారకుండా న్యూట్రాసిటికల్ ఔషధాల తయారు చేసుకునే అవకాశం ఉందన్నారు.

**రెండేళ్లుగా సమపాళ్లలో సంక్షేమం- అభివృద్ధి** కూటమి ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సంక్షేమం- అభివృద్ధి-సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా తిరుపతి, అమరావతి, విశాఖలో మూడు ప్రాంతాల్లో మూడు సభలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధిని ట్రాక్ లో పెట్టామని .. పెట్టుబడులు ఉద్యోగాల కల్పన జరుగుతోందని అన్నారు. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం అని వివరించారు. సూపర్ సిక్స్ లో చెప్పినవాటికంటే అదనంగా ఇచ్చామని తెలిపారు. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్లు, మత్స్యకారులు ఇలా అందరికీ సంక్షేమం అందిస్తున్నామని వివరించారు.

**గొడ్డలి పార్టీది ఓర్వలేనితనం** డీఎస్సీ ద్వారా దాదాపుగా 16 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని .. పరీక్షలు అంటే తెలీని వ్యక్తులు, రిజర్వేషన్ల గురించి అవగాహన లేని వాళ్లు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని దగా చేశారని.. కూటమి ప్రభుత్వం వచ్చాకే ఉద్యోగాలు ఇచ్చి జాబ్ కేలండర్ విడుదల చేశామన్నారు. దీన్ని చూసి ఓర్వలేకే నేరాలు ఘోరాలు చేసి ఎదుటివారిపై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. గొడ్డలి పార్టీ చరిత్ర రాష్ట్రంలో అందరికీ తెలుసని... నేరాలు చేసి ఎదుటి వాళ్లపై నెట్టేస్తుందని ఆక్షేపించారు. చేసిన ప్రతీ ఆరోపణకూ మంత్రులు అధికారులు పూర్తిగా వివరణ ఇచ్చారని.. దీనికి ఆ వైపు నుంచి సమాధానం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత ఆ పార్టీకి లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులను గొడ్డలి పార్టీ నేతలు క్షమాపణలు కోరాలన్నారు. ప్రజల్ని క్షమాపణ కోరకుండా రాష్ట్రంలో రాజకీయాలు చేసేందుకు గొడ్డలి పార్టీకి అర్హత లేదన్నారు. ప్రజలకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నందుకు తాను సంతోషిస్తున్నానని.. కానీ వైసీపీ పార్టీ నేతలు రాష్ట్రంలో భూ కబ్జాలు చేశారని రికార్డులు తారుమారు చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రానికి వెళ్లి అక్కడి ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రికార్డులు తారుమారు చేశారన్నారు. ఈ నేరంలో రూ.1500 కోట్ల అక్రమాలు జరిగాయన్నారు. ఇంత నేరం జరిగితే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు.. వినుకొండ మాజీ ఎమ్మెల్యేను ఎందుకు సస్పెండ్ చేయలేదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకు రారని.. కోడి కత్తి డ్రామాలు ఆడేవారికి వరికోతలు ఎలా తెలుస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. గంజాయి బ్యాచ్ లను ఓదార్చేవారికి పంటల సాగు ఎలా తెలుస్తుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలంటే గొడ్డలి పార్టీ వ్యక్తులను దూరంగా పెట్టాలని సీఎం వ్యాఖ్యానించారు.

**అందరి ఆరోగ్యం కోసం యోగాంధ్ర** అనంతరం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా నివేదికను ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందించే వివిధ పౌరసేవలను మెరుగ్గా అందించటంలో కృషి చేస్తున్న అధికారులను అభినందించారు. ఆగస్టు 15 లోగానే రాష్ట్రవ్యాప్తంగా సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నట్టు వివరించారు. ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. జూన్ 21 తేదీన రాష్ట్రంలో కోటి మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంపన్నమైన, ఆనందకరమైన ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయటమే లక్ష్యమని వివరించారు. అనంతరం సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఉత్పత్తి అవుతున్న కోకో ద్వారా తయారైన చాక్లెట్లను, కొబ్బరి, పామాయిల్ ఉత్పత్తుల ప్రదర్శనల్ని పరిశీలించారు. వరి ఊక, గడ్డి ద్వారా తయారైన వివిధ ఉత్పత్తులు, గుర్రపు డెక్క ద్వారా తయారైన వర్మీ కంపోస్టును సీఎం పరిశీలించారు. ఆక్వా వ్యర్థాల ద్వారా తయారైన ఉప ఉత్పత్తులను పరిశీలించి తయారీ దారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.







## తన అభిమాని సత్యనారాయణ ను ఆత్మీయంగా మాట్లాడిన సీఎం







**ఆచంట బ్యూరో చీఫ్ నంది పత్రిక** ఎప్పటి నుంచో తనను చూడాలనుకుంటున్న ఓ అభిమాని కోరికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం కామధేనువులంక గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే వృద్ధుడు సీఎం చంద్రబాబుకు వీరాభిమాని. తమ నియోజకవర్గానికి చంద్రబాబు వస్తున్నారని, దూరం నుంచైనా ఆయన్ను చూడాలని మాట్లాడిన వీడియో వైరల్ అయ్యి సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లిన విషయం తెలిసిందే. సత్యనారాయణ గారూ సిద్ధాంతంలో కలుద్దాం అని సీఎం రిప్లై కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధాంతం వెళ్లిన సీఎం చంద్రబాబు...కార్యక్రమం అనంతరం తన బస్సులోకి సత్యనారాయణను ప్రత్యేకంగా పిలుపించుకున్నారు. కాసేపు ఆత్మీయంగా మాట్లాడి కుటుంబ వివరాలు, ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తన కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అతనికి వైద్యసాయం అందించాలని సత్యనారాయణ ముఖ్యమంత్రిని కోరారు. తమ గ్రామానికి డ్రైనేజ్ సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. తన అభిమాని కుమారుడికి వైద్యం చేయిస్తానని భరోసా ఇచ్చిన సీఎం... సత్యనారాయణకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం సిద్ధాంతంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం సిద్ధాంతంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివాకర శ్రీనివాసులు, నాగలక్ష్మి అనే రైతు కుటుంబంతో సీఎం మాట్లాడారు. దివాకర శ్రీనివాసులు, నాగలక్ష్మీతో కలిసి వారి పొలాన్ని పరిశీలించారు. గతంలో తమ భూమి ఇనాం భూమిగా నమోదైందన్న విషయం తమకు తెలియదని సీఎంకు దివాకర దంపతులు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రీ సర్వే ప్రక్రియ ద్వారా సమస్య పరిష్కారమైందని ముఖ్యమంత్రికి తెలిపారు. అనంతరం మామిడిసెట్టి సాయి సుబ్రహ్మణ్యం అనే రైతుతో సీఎం ముఖాముఖి అయ్యారు. తన పౌల్ట్రీ వ్యాపారం గురించి సీఎంకు వివరించి.. రీ సర్వే ప్రక్రియ గురించి తన అభిప్రాయాన్ని సుబ్రహ్మణ్యం పంచుకున్నారు. ఇక రీ సర్వేలో సమస్య పరిష్కారం పొందిన రైతులతో సీఎం సమావేశమయ్యారు. 2023లో ఇనాం ఖాతాలు ఫ్రీహోల్డ్ భూములుగా మార్చడంతో ఇబ్బందులు పడ్డామని రైతులు సీఎంకు వివరించారు. దీంతో వ్యవసాయ రుణాలు పొందడానికి, విక్రయాలు జరుపుకోవడానికి, రిజిస్ట్రేషన్‌కు తీవ్ర ఇబ్బందులు పడ్డామని రైతులు సీఎంతో చెప్పారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి పట్టాదారు పుస్తకాలు అందించి గ్రూప్ ఫోటో దిగారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి పట్టాదారు పుస్తకాలు అందించి గ్రూప్ ఫోటో దిగారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com